19-6-1992 శుక్రవారం 10 పేజీలు సంపుటి :63 సంచిక :25 విడిప్రతి : రు. 1.50 లు

జయోక్తి

స్థాపకుడు : నెల్లూరు వెంకటరామానాయుడు

కలర్ ఆటో జెరాక్స్
శ్రీ రాఘవేంద్ర ఆటో జెరాక్స్
రాధా థియేటర్ ఎదురుగా
నెల్లూరు ఫోన్ : 23649
అామినేషన్ సౌకర్యము కలదు

ఈ ఓటమితో నైనా పాఠం నేర్చుకుంటారా ?

అనుకున్నంతా అయింది; హిమయత్ నగర్ ఉప ఎన్నికలో శ్రీ జగన్నాథ రావు అద్భుతం తిరగబడింది. ఊహించినదానికంటే అనూహ్యరంగా ఓడిపోయారాయన. టికెట్ చేతికి వచ్చిన రోజే, గెల్చినట్లు, ముఖ్యమంత్రి పీఠంపై అధిష్టించినట్లు ఊహల్లో తేలిపోతూ, కలలు కంటూ, వాచాలత్వం ప్రదర్శించిన ఆయనకు ఈ ఓటమి మంచి గుణపాఠం నేర్పింది. ఉన్నత స్థానాలలోని వారితో స్నేహం వున్నంత మాత్రాన, ప్రజలూ తమను నెత్తిన పెట్టుకొని ఊరేగుతారనే అహంభావం ప్రదర్శించినందుకు తగిన శాస్తి జరిగింది. అసమ్మతి వాదులు ఆయనకంటే ఎక్కువగా భంగు తిన్నారు. జగన్నాథ రావును ఒక అస్త్రంగా వాడుకొని ముఖ్యమంత్రిపై ముట్టడి జరపాలని కాచుకొని వుండిన హనుమంతాదులకు అది అస్త్రం ఎదురు తిరిగి వారి గుండెల్లోని గుచ్చుకున్నది. జగన్నాథ రావు ఓడిపోవడం కంటే, రీపోలింగుకు ఆదేశం రాకపోవడమే వారికి పెద్ద ఎదురుదెబ్బ. ప్రధాని తన స్నేహితుడ్ని రక్షించడానికి ఏ విధంగానైనా ఎన్నికను రద్దు చేయిస్తారని వారు ఆశ పడ్డారు. నాలుగు రోజుల పాటు నిర్ణయం ఆలస్యం కావడం వారి ఆశను

హైదరాబాదు లేఖ

బలపరచింది. కాని ప్రధాని రియా నుంచి తిరిగి రాగానే లెక్కింపుకు ఆదేశం రావడంతో వీరు ఉక్కిరిబిక్కిరై పోయారు. రీపోలింగే జరిగి వుంటే, ఎన్నికను సక్రమంగా నిర్వహించడంలో విఫలమైనందుకు జనార్దన రెడ్డి రాజీనామా కోరివుండేవారు; పి.వి.అయిష్టతకు గురైనాడనే ప్రచారం చేసి ఎమ్మెల్యేలను కూడగట్టివుండేవారు. ఇప్పుడు ఆ రెండూ జరగలేదు.

జనార్దనరెడ్డిని బలహీన పరచడానికి అసమ్మతీయులు చేసే ప్రతి ఎత్తుగడా, ఆయనకు బలవర్ధకమైన టానిక్ మాదిరి మారిపోతున్నాయి. ఒక్కొక్క సంక్షోభం నుంచి ముఖ్యమంత్రి మరింత సుస్థిరత్వంతో బయటపడుతున్నారు. ఈ తాజా విజయంతో ఆయన స్థానం మరింత పటిలమైంది. కాని వ్యక్తిగత ఈర్ష్య అసూయలతో రీపోలింగ్‌పై అసమ్మతీయులు చూపిన పట్టుదల పార్టీని చులకన చేసింది. ఎన్నికల కమిషన్ సైతం వీరితో గొంతు కలిపి, నాలుగు రోజుల పాటు నిర్ణయం నానబెయడం ఆశ్చర్యం గొల్పే పరిణామం. ఎన్నికల ప్రధానాధికారి శ్రీ టిఎన్ శేషన్‌ను అభిశంసించాలని ప్రతిపక్షాలు చేసే ఆందోళన

కొరవ 6 పేజీలో

జయోభవ! విజయోభవ!



భారత రాష్ట్రపతి కాబోతున్న డాక్టర్ శంకర దయాళ్ శర్మ

NCS రెసిడెన్షియల్ జూనియర్ కాలేజి

రోహిణి నగర్ (ముత్తుకూరు రోడ్డు) నెల్లూరు -524 004, Ph: 23538.

అనుభవపరులైన అధ్యాపకులచే INTER బోధన
మరియు EAMCET శిక్షణ
Sr. Inter క్లాసులు జరుగుచున్న వి
గ్రూపులు : MPC మరియు BiP
మీడియం : ఇంగ్లీషు మరియు తెలుగు

24-6-92 నుండి జూనియర్ ఇంటర్ క్లాసులు ప్రారంభము.
నెమి రెసిడెన్షియల్ సౌకర్యము కలదు.
బాలబాలికలకు ప్రత్యేక హాస్టలు వసతి కలదు.
బాలికలకు బస్సు సౌకర్యము కలదు.

పూర్తి వివరములకు NCS ఆఫీసు నందు సంప్రదించండి.

K.S. Rao
Correspondent.

చంద్రయ్యా! నీ వంటికి దేశం గాలి పడదయ్యా!

జిల్లా తెలుగు దేశం కమిటీ అధ్యక్షుడు శ్రీ నల్లపరెడ్డి చంద్రశేఖరరెడ్డి తన పదవికి రాజీనామా గేకి పారేశారు. మూడు నెలలు కూడా కాలేది ముళ్ళకిరీటం నెత్తిన పెట్టుకొని; అప్పుడే వెగటు పుట్టేసింది. పిరువెనుక ఏదో ఒక తోక వుండ కుంటే ఈ ముసలి వయసులో తనకేసి ఎవరూ తేరిపార చూడరని, ఆర అవలారుతుంటిన పిల్ల కుంకలను గడ్డం పట్టుకొని బ్రతిమలాడి మరీ అధ్యక్ష పీఠం తలపై అలంకరించుకున్నారు ఎన్.పి. ఎన్టీ రామారావు గారు పదవైతే ఇచ్చారు కాని, దాన్ని అనుభవించ వస్తేనా? పెళ్ళిచేసి, కాపురానికి పంపని పిల్ల తండ్రిలాగా పెద్దాయన పగ్గాలు చేత పట్టుకొని ఉదకారించడం మొదలు పెట్టేసరికి ఎన్సికి అలుగుటయే ఎరుగని పద్యం గుర్తుకు వచ్చింది. అలిగినంత మాత్రాన సముద్రాలు పొంగి, ఆకాశం బ్రద్దలు కావడానికి తాను అజాత శత్రువు కాదు; అది పౌరాణిక సినిమా కూడా కాదు- అందుకని రాజీనామా పత్రం పంపడం ద్వారా తన అలుకను బిగ్‌బాస్‌కు ఎరుక పరచి కోట స్వగృహంలో కృష్ణా, రామ (రెండోది అంటే వేరే అర్థం వస్తుందని మొదటి పదమొక్కటే జపిస్తున్నారని వేగుల వర్తమానం) అంటూ కాలక్షేపం చేస్తున్నాడు.

ఎన్టీఆర్ చెప్పుడు మాటలకు, చాడీలకు చెవి ఒగ్గడమే ఈ పరిస్థితికి కారణమంటారు. పార్టీలో ఏదో ఒక



రూపేణా పెత్తనం పొందడానికి విఫల యత్నం చేస్తున్న డాక్టర్ల ద్వయం - రామకృష్ణారెడ్డి, పెంచలయ్య ఎన్సిపైన వాలా పితూరీలే గండిపేటకు మోశారట; భీష్మపితామహుడి వంటి ధనెంకుల వారి ఆశీర్వాదం వీరికుంది. అందువల్ల అన్నగారి రాజ దర్బారులోకి ఎంట్రీ సులభతరమై పోయింది. టౌన్ కమిటీ ఎన్నికల్లో రమేష్ రెడ్డి రాజకీయానికి బలైపోయి, వేదికమీద నుంచి క్రిందకు త్రోసివేయించుకున్న పరిస్థితులలో అర్ధముఖం పట్టిన డాక్టర్ల ద్వయం చెప్పే మాటలకు, ధనెంకుల కొండపనాయుడుగారల సర్టిఫికెట్ జతకావడం వల్ల ఎన్టీఆర్ యదాతథంగా నమ్మేస్తున్నాడు. అప్పటికి మూడు సార్లు వీటిపై ఎన్సిని, దేగాను పిలిపించి పంజాయిషీ అడిగారట. ఎంతైనా పూర్వ జన్మలో పెద్దరికంతో వెలిగిన వాడే కదా- తప్పు చేసిన స్కూలు పిల్లవాణ్ణి హెడ్మాస్టరు మందలించినట్లు పదే పదే అవమానించడంతో సహించలేక పోయారు. ఎన్టీఆర్ ఎటూ తన వైఖరి మార్చుకోడు, మార్చుకోలేడు. అందుకని తనే సర్దుక పోయాడు- రాజీనామా ద్వారా!

> ఎన్టీఆర్
> చాడీలకు
> చెవిచ్చేకొద్దీ
> తెలుగు
> దేశంలో
> వుండేవారికి
> పొయ్యి సెగన
> వున్నట్లుంది!

అసలు ఎన్సి తత్వానికి తెలుగు దేశం తీరుకు పొత్తు కుదరదు. రచ్చ బండమీద పెద్దరికంతో తీర్పులు చెప్పడం అలవాటైన వాడికి 'కాల్మొక్త బాంచను' అని తీరాల్సిన పార్టీలో మనుగడ సాధ్యమా? కాంగ్రెస్‌లోకి పోవడానికి, వాకిట్లోనే జనార్దనరెడ్డి వున్నారు. ఆ అడ్డు తొలగించుకొనే పాశుపతాస్త్రం తన వద్ద లేదు. ఇంకొక ప్రక్క లోపలుండి ఉక్కపోత భరించలేక, బయటకు వచ్చి ఆశ్రయం పొందే చోటులేక కుడితిలో పడ్డ ఎలుకలాగానూ, కాఫీలో పడ్డ ఈగ లాగానూ తనకలాడి పోతున్న సోదరుడి పరిస్థితి చూస్తూనే వున్నాడాయె! గత్యంతరం లేక, తలదాచుకోను వస్తే ఎన్టీఆర్ చులకనగా చూస్తున్నాడు. పాపం, ఎన్ సిది జాలిపడాల్సిన పరిస్థితే! కాలం కలిసి వచ్చే వరకు కృష్ణా, కృష్ణా అనుకోవడమే ఉత్తమం.

ఎన్సి ఒక్కడే కాదు- తక్కిన తెలుగు దేశం వాదులకూ పొయ్యి సెగన వున్నట్లుంది. చింత చచ్చినా పులుపు చావనట్లు ఎన్టిఆర్ ప్రవర్తనలో అణువంత మార్పురాలేదు. అహంకారం ఆవగింజంత చావలేదు. ఆత్మాభిమానం చంపుకొని అణగి మణగి వుందామంటే, ఫలితం ప్రయోజనమేమిటన్నది సమస్య. అధికారమా కనుచూపు మేరలో లేదు. మహానాడు మహాజన సముద్రం- ఉప ఎన్నికల్లో అయిపులేక పోవడంతో ఉసూరుమన వలసి వస్తున్నది. సిటీలోని రెండు సీట్లలోనూ కనీసం రెండవ

కొరవ 8 పేజిలో

బహిరంగవేలము

1) ఏ. నరేంద్ర కుమార్ పాన్ బ్రోకర్స్ పి.బి.యల్. నెం.150 రు 762 ఎ గిరిపురం తిరుపతి వారి తాలూకు కాలపరిమితి గడిచినప్పటికి 10.1.91 నుండి 2.5.91 తేది వరకు గల విడిపించని వస్తువులు 20.6.92 వుదయం 10 గంటల నుండి 762 ఎ గిరిపురం తిరుపతిలో బహిరంగముగా వేలము జరుపబడును.

2) పారిస్మాల్ చంద్ అశోక్ కుమార్ పాన్ బ్రోకర్స్ పి.బి.యల్. నెం 200రు 3 వ లైను బ్రాడీపేట - గుంటూరు - వారి తాలూకు కాలపరిమితి గడిచినప్పటికి 15.10.90 నుండి 31.12.90 తేది వరకు గల విడిపించని వస్తువులు 25.6.92 తేది వుదయం 10 గంటల నుండి 3 వ లైను బ్రాడీపేట గుంటూరులో పై అడ్రసు గల వారు అంగడిలో బహిరంగముగా వేలము జరుపబడును.

3) శ్రీ లక్ష్మి వెంకటేశ్వర అండ్ కో పి.బి.యల్. నెం. 63 రు 7/256 మిట్టవీధి - తిరుపతి వారి తాలూకు కాలపరిమితి గడిచినప్పటికి 24.11.90 నుండి 25.2.91 తేది వరకు గల విడిపించని వస్తువులు 30.6.92 తేది వుదయం 10 గంటల నుండి 7/256 మిట్టవీధి, తిరుపతిలో బహిరంగముగా వేలము జరుపబడును.

4) శ్రీ లక్ష్మి వెంకటేశ్వర పాన్ బ్రోకర్సు పి.బి.యల్.నెం 207/88 రు 118 నిమ్మకాయల వీధి, తిరుపతి వారి తాలూకు కాలపరిమితి గడిచినప్పటికి 10.4.90 నుండి 17.4.91 తేది వరకు గల విడిపించని వస్తువులు 6.7.92 తేది వుదయం 10 గంటల నుండి 118 నిమ్మకాయల వీధి తిరుపతిలో బహిరంగముగా వేలము జరుపబడును.

5) పున్‌రాజ్ - రామ్‌లాల్ జైన్ పాన్ బ్రోకర్సు పి.బి.యల్. నెం 88 రు 1-101-1 పోస్టాఫీసు వీధి, రేణిగుంట వారి తాలూకు కాలపరిమితి గడిచినప్పటికి 2.1.91 నుండి 31.5.91 తేది వరకు గల విడిపించని వస్తువులు 10.7.92 తేది 1-101-1, పోస్టాఫీసు వీధి రేణిగుంటలో బహిరంగముగా వేలము జరుపబడును.

6) కావేరి పాన్ బ్రోకర్సు పి.బి. యల్. నెం. 6/85-86 రు 14.9.134 గుర్లింగుపేట చిత్తూరు వారి తాలూకు కాలపరిమితి గడిచినప్పటికి 13.8.89 నుండి 10.9.90 తేది వరకు గల విడిపించని వస్తువులు. 11.7.92 తేది వుదయం 10 గంటల నుండి 14.9.134 గుర్లింగు పేట, చిత్తూరులో బహిరంగముగా వేలము జరుపబడును.

7) శ్రీ లక్ష్మి బాలాజీ పాన్ బ్రోకర్సు పి.బి.యల్. నెం 8/81-82 రు 10.559-5 సంతపేట నెల్లూరు వారి తాలూకు కాలపరిమితి గడిచినప్పటికి 11.5.87 నుండి 13.6.89 తేది వరకు గల విడిపించని వస్తువులు 15.7.92 తేది వుదయం 10 గంటల నుండి 10.559-5 సంతపేట, నెల్లూరులో బహిరంగముగా వేలము జరుపబడును.

8) శాంతి లాల్ వలశిలాల్ పాన్ బ్రోకర్స్ పి.బి.యల్. నెం 56/85 17x1 అరండల్ పేట - గుంటూరు వారి తాలూకు కాలపరిమితి గడిచినప్పటికి 3.11.88 నుండి 18.4.91 తేది వరకు గల విడిపించని వస్తువులు 30.7.92 తేది వుదయం 10 గంటల నుండి 17x1 అరండల్ పేట గుంటూరులో బహిరంగముగా వేలము జరుపబడును.

కె.వి. రామకృష్ణారావు
11/268 సంతపేట, నెల్లూరు

పినాకిని తీరం

శృంగ భంగం!

హిమయత్ నగర్ ఓటమి శృంగభంగం కాంగ్రెస్‌కు కాదు; కీలు బొమ్మగా మోసపోయిన అభ్యర్థి జగన్నాథరావుకు కాదు; ఎవ్వరి సహాయ సహకారాలూ లేకుండా గెల్పించుకో గలమని విస్మరింపబడ్డ ముఖ్యమంత్రికి కానే కాదు; విజయగర్వంతో విర్రవీగిన హనుమంతాది అసమ్మతి వర్గనాయకులకు- ముమ్మాటికి, అక్షరాలా వారికే!

ఆరలేక మద్దెల ఓడన్నట్టు ఎంత రచ్చచేశారు, ఆగం చేశారు, వీధి కెక్కారు, వీరంగం చేశారు ఈ నాయకులు! వీరు అసమ్మతీయులు కాదు; రాజకీయంగా పార్టీ వినాశకులు! లేకుంటే ఇంత అల్లరి చిల్లరగా వ్యవహరించరు, కాంగ్రెస్ ప్రతిష్ఠ ప్రధాని పి.వి. పరువు తీసి వుండరు! చర్య ఏదైనా తీసుకోవలసివస్తే, కాంగ్రెస్‌నుండి ఎవరైనా గెంటబడవలసి వస్తే అందులో ప్రథముడు మాజీ పిసిసి అధ్యక్షుడు వి.హనుమంత రావు! జంట నగరాలలో బి.జె.పి. అభ్యర్థి గెలవడం మత సామరస్యాన్ని కోరే విజ్ఞులెవరూ కోరుకోరు. కాని తమ అవకతవకలతో, అంతఃకలహాలతో కాంగ్రెస్ వారు సీటును పళ్ళెంలో పెట్టి చేజేతులా వారికి అర్పిస్తుంటే, వీళ్లకేమి పోయేకాలమా అనుకోవడం తప్ప చేయగలిగేదేముంది?

జగన్నాథరావును అభ్యర్థిగా ప్రోత్సహించిన వారు, పెట్టించిన వారు, ఆయన ఓటమికి ఇప్పుడు మొసలి కన్నీరు కారుస్తున్నావా. జగన్నాథరావు గెలవాలని మనస్ఫూర్తిగా కోరుకున్న వారు కాదు; జనార్దన రెడ్డి మీద సమరానికి ఒక శరంగా ఆయన అభ్యర్థిత్వాన్ని ప్రయోగించుకోవచ్చునని ఆశించిన వారే! జగన్నాథరావు గెలుపు మీద నిజమైన శ్రద్ధాసక్తులు వుంటే, ఆయన అభిమానులు - అర్హుడైన, సమర్థుడైన అభ్యర్థి ఓడిపోయినందుకు విచారం వ్యక్తం చేయవలసింది; కాని ఆయనతో ఓటమికి బాధపడేవారు ఒక్కరూ లేరు - అందరూ ఆ ఓటమిని జనార్దనరెడ్డి మీద ఎక్కుపెట్టడంలోనే వారి నిజ ఉద్దేశ్యం వెల్లడి అవుతున్నది.

జగన్నాథరావు గెల్చివుంటే అది ప్రత్యేక ప్రాముఖ్యత గల వార్తగా వుండేది; గతంలో జరిగిన ఫలితాలన్నిటిని బట్టి ఓడిపోవడం అంత ఆశ్చర్యకరమేమీ కాదు. ఆ నియోజక వర్గం ఏర్పడినప్పటి నుండి కాంగ్రెస్ గెల్చింది ఒక్కసారంటే ఒక్కసారే - అదీ 1989 లో! అక్కడ బి.జె.పి. అభ్యర్థిగా నరేంద్ర గెలవడం ఇది మూడవ సారి. 1985, 1989, 1992 ఉప ఎన్నిక ఫలితాలను దిగువ వుదహరిస్తున్నాము.

1985

నరేంద్ర (బి.జె.పి) 38941,
కె. ప్రభాకర రెడ్డి (కాంగ్రెస్) 18588

1989

వి. హనుమంత రావు (కాం) 46213
నరేంద్ర (బి.జె.పి) 35705

ఉప ఎన్నిక

దీన్నిబట్టి 1989 లో హనుమంతరావు గాలి వాటంగా మంచి మెజారిటీతో గెలుపొందగలిగారు గాని, సాంప్రదాయకంగా అది కాంగ్రెస్ వ్యతిరేక నియోజక వర్గమేననేది తెలుస్తుంది. మరొకటి - 1989 లో తెలుగుదేశం బలపరచి నప్పుడు నరేంద్ర ఓడింది 10.500 ఓట్ల తేడాతో; మొన్నటి ఉపఎన్నికలో తెలుగుదేశం తన అభ్యర్థిని ప్రత్యేకంగా నిలబెట్టినా 8500 ఓట్ల మెజారిటీతో గెల్చాడు నరేంద్ర. మిత్ర పక్షాలుగా వుండవలసిన రెండు పార్టీల ఓట్లు కలిస్తే 42 వేలు అవుతుంది. 1985 లో మిత్రపక్షాల అభ్యర్థిగా 20

కొరవ 8 పేజిలో

✪ సంస్మరణ ✪



మిత్రుడు 'కిష్టప్ప'
(టి. కృష్ణారావు పిఇటి)
స్వర్గస్థులై 19.6.92 తేదికి సంవత్సరమైంది.

సంస్మరిస్తూ
- మిత్రులు.

జమీన్‌రైతు

అమెరికా కన్నెర్ర

అమెరికాకు ఈ మధ్య చీటికి మాటికి మూడవ ప్రపంచ దేశాలపై కన్నెర్ర చేయడం అలవాటైపోతూంది. అవతలి వారి విషయాల్లో అనవసరంగా తల దూర్చడం , చెప్పిన మాట వినడం లేదని కోపగించడం ఆనవాయితీగా మారుతూంది. ఇప్పుడు భారతదేశంపై కూడా అలిగి వుంది అమెరికా. పేటెంట్ హక్కులను పరిరక్షించడం లేదనే కారణంతో భారతీయ దిగుమతులపై పన్నులు విధించింది; రష్యానుంచి రాకెట్ ఇంజన్లు తెచ్చుకున్నందుకు భారత రోదసి పరిశోధనా సంస్థను బ్లాక్‌లిస్ట్ చేసి , ప్రపంచంలోని ఏ దేశమూ అంతరిక్ష అణు పరీక్షల పరికరాలను ఇవ్వడానికి లేదని నిర్బంధిస్తూంది; సుదూర లక్ష్యాలను ఛేదించే అగ్ని క్షిపణి ప్రయోగం చేసినందుకు ఆర్థిక, ఆయుధ సహాయాలను నిలిపివేయిస్తాననీ బెదిరిస్తోంది; చివరకు , మొన్న విజయవంతమైన ఎఎస్ఎల్‌వి రాకెట్ తదనంత అభివృద్ధిని ఆపాలని దబాయిస్తోంది.

గోర్బచెవ్ పుణ్యమా అని సోవియట్ రష్యా ముక్కచెక్కలైనప్పటి నుంచి అమెరికా అహంకారానికి అవధులే లేవు. ప్రపంచంలో ఆర్థిక, ఆయుధ సంపన్నమైన ఒకే ఒక అగ్రరాజ్యంగా మిగలడంతో తాము చెప్పినట్లు ప్రపంచం నడవాలని శాసిస్తున్నారు ఆదేశ నాయకులు. జర్మనీ , ఇంగ్లండు, ఫ్రాన్సు, జపాన్ దేశాలు కలిస్తే అమెరికా కంటే బలోపేతమైన ఆర్థిక శక్తిగా రూపాంతరం చెందగలవు. కాని ప్రపంచ వ్యాప్తంగావున్న వ్యాపారావసరాల దృష్ట్యా వారు అమెరికాను ప్రోత్సహిస్తారే తప్ప వ్యతిరేకించరు. దీని ఫలితంగా క్యాపిటలిస్ట్, సోషలిస్ట్ బ్లాకులుగా వుండిన ప్రపంచం , ఇప్పుడు ధనిక, బీద దేశాలుగా విడిపోతున్నది.

ఇండియా కాని, పాకిస్తాన్ కాని, ఇరాక్ కాని, మరోక దేశం కాని ఇప్పుడు తాను చెప్పినట్లే ఉండాలని అమెరికా పంతం. ఎఎస్ఎల్‌వి రాకెట్లు , అగ్ని క్షిపణులు తయారైతే తమ అధికారానికెక్కడ ముప్పు వస్తుందోనని దానిభయం. ప్రపంచం ఏమైపోయినా తన వ్యాపారావసరాలు, ప్రజల ఉద్యోగావకాశాలు, సంపద వృద్ధి వసతులు ముఖ్యమని రియో వన్యరక్షణ సదస్సులో తెగేసి చెప్పిన జార్జిబుష్; తమ స్వీయ రక్షణకోసం , శాస్త్ర సాంకేతికాభివృద్ధికోసం, విద్యుత్ ఉత్పత్తి కోసం అణు, అంతరిక్ష పరీక్షలు జరుపుకొనె భారత దేశంపై మండి పడడంలోనే 'వారి సంకుచిత బుద్ధి బయట పడుతున్నది. తమ అణ్వాయుధాలట్లే పెట్టుకొని , స్టార్ వార్ శస్త్ర పరికరాల వృద్ధిని కొనసాగిస్తూ - ఇతరులెవరి వద్ద అణ్వాయుధాలుండ కూడదని చెప్పడంలోనే అమెరికా పొగరు వ్యక్తమవుతున్నది. తన దగ్గర ఆయుధాలుండడం ప్రపంచానికి ప్రమాదం కానపుడు, ఇండియా దగ్గర వుంటే ఎట్లా ప్రమాదమౌతుంది?

అమెరికా మాట కాదంటే ఐఎంఎఫ్ అప్పు ఇవ్వదు; ప్రపంచ బ్యాంకు తలుపులు మూసుకుంటాయి; ఐక్యరాజ్య సమితి ఆంక్షలతో హుంకరిస్తూంది; యూరోపియన్ దేశాలు మనకే వస్తువూ ఇవ్వవు; మన నుంచి ఏదీ తీసుకోవు. మన ఆర్థిక వ్యవస్థ అతలాకుతలమై పోతూంది. ఆ భయంతోనైనా చచ్చినట్లు మాట వింటామనివారి నమ్మకం.

అయితే ఒక దేశం ఇంకొక దేశాన్ని బెదిరించి, భయపెట్టి, లొంగదీసుకోవడం జరుగుతూ పోతే ఇక ఏ పేద దేశమైనా బ్రతక గలదా?

అమెరికాతో పేచీ పెట్టుకోవడం క్షేమం కాదని , ప్రస్తుతానికి వారు చెప్పిన ప్రకారం నడుచుకోవడం ఉత్తమమని మన దేశంలోనే కొన్ని వర్గాలు, కొందరు నాయకులు అభిప్రాయ పడుతున్నారు. అమెరికా ఇష్టానుసారం నడవడం వల్ల తాత్కాలికంగా ఐఎంఎఫ్ అప్పు సప్పులు సులభంగా వచ్చేమాట నిజమే కాని; దాని కోసం దీర్ఘకాలంలో దేశాభివృద్ధికి కీలకమైన అంతరిక్ష పరిశోధనలను నిలిపివేయడం, ఆత్మాభిమానాన్ని చంపుకోవడం వినాశనానికి దారితీస్తుంది. అంతకంటే , ఇప్పటి కిప్పుడు అమెరికా ఆంక్షలవల్ల జరిగే నష్టాన్ని భరించి, కష్టాలు ఎదుర్కొని, స్వయంకృషితో స్వంత కాళ్ళపై నిలబడడం మంచిదౌతుంది.

మొన్నటి రియో సభలో భారతదేశం 176 దేశాల మధ్య తన ప్రత్యేకతను నిరూపించి, ప్రాధాన్యత పొందింది. అదే రీతిలో అమెరికా దురహంకారానికి వ్యతిరేకంగా ప్రపంచాభిప్రాయాన్ని సంఘటితం చేసేందుకు భారత దేశం నడుము బిగించ గల్గితే - అంతర్జాతీయంగా ఇండియాకు నాయకత్వం లభించే అవకాశం వుంటుంది. ఇండియా, చైనాలు ఒకే బాటలో నడవ గల్గితే అమెరికాకు తీసిపోని ఆర్థిక ఆయుధ సంపత్తి సమకూరుతుంది. ఎప్పటికైనా పేద దేశాలను బలవంత రాజ్యాల దౌర్జన్యాలనుంచి రక్షించాలంటే ఈ రెండూ ఏకం కావడం తప్పని సరి. ఈ వాస్తవాన్ని గుర్తించి భారత ,చైనాలు తమ సరిహద్దు వివాదాలను ప్రక్కన బెట్టి , స్నేహ హస్తాలు చాచుకోవడం అవసరం. మొన్నటి ప్రధాని శ్రీ పి.వి చైనా పర్యటనలో , సమాధి చెందిన హిందీ చీనీభాయిభాయి నినాదం పునరుజ్జీవనం పొందడం ఆశాకు అంకురార్పణగా భావించాలి.

జమీన్‌రైతు

8 పేజీలు అణా

19-6-42.

50 ఏళ్ళ క్రితం ఈ వారం

బొబ్బిలి రాజ్యంలో ముక్కుపుడకల జప్తి

బొబ్బిలి యెస్టేటు రాజా వారి రెవిన్యూ ఉద్యోగి శ్రీబండారు సూర్యనారాయణ స్వామిగారు తలతంపర గ్రామంలో కిస్తులు వసూలు చేయు సందర్భాన తమ ఎస్టేటు రైతు అయిన ఒక వాకలియింటికి కిస్తు వసూలుకుపోగా రైతు లేక పోయెను. ఆ రైతు భార్య మాత్రము యింటివద్ద యుండి తనభర్త లేడని, రాగలడని చెప్పెనట. శ్రీ సూ.నా. స్వామిగారు కోపాటోప పరిరంభులై, తమ అధికార ప్రతిష్టలకు భంగము వచ్చు నేమోయని సందేహించినటుల ఆమెను గద్దించి ఎస్టేటు రెవిన్యుకు నష్టము వచ్చునేమోయని బలవంతంగా, ఎంత ప్రతిమాలు కొన్నను వినక ఆమె ముక్కు పుడకలను (బొబ్బిలిమాట: ముక్కుపుల్లలు) జప్తిచేశారట. వీటికిమ్మత్తు 0-8-0లు అని అందరికీ అచ్చటి వారికి తెలిసిన విషయమే... ముక్కుపుడకలు జప్తి చేయుటౌతదనిగూడ తెలియని మనిషికి ఎట్లివ్వారయ్యా నౌకరి? ఎస్టేట్లలో ఈ విధంగా జప్తి చెయ్యడమే ఉద్యోగార్హతేమో?

పల్లెలు

లేబూరు ప్రతిభ

నాలు 4 వేల జనాభా చేతను, పాడుబడిన ఎల్లైన మేడల చేతను, ఆరుమట్లు ఆవరింపబడిన మురికి గుంటల చేతను, అస్తుండియు దేదీరిస్తున్న దేవాలయాలచేతను, బోర్లుండియు పాడుబడిన బావుల చేతను, కోర్టుండియు విచారించ తరగని కేసుల చేతను, పాత లెక్కలు తేల్చకనే కొత్త నాటకాలు వేయించు నూత్న సమాజాలచేతను, నైఋతిమూల ముండమోసిన చెరువుచేతను, ఉత్తరాన పాడుబడ్డ దరువుచేతను, రమణమామ అచ్చుగుద్దించినట్లు మామిడి, వేప, టెంకాయ, కిచ్చిరి, గజనిమ్మ, ఆకుతోటల చేతను, నూటికి 90 మంది నిరక్షరకుక్షులచేతను, సంవత్సరానికొక తరగతి వంతున ఎత్తివేసే బోర్డు పాఠశాల కోళచేతను, కాంగ్రెసు మెంబరు కలికానికి గూడా లేని రాజభక్తి చేతను, మోపూరును ఏమాత్రం తీసిపోని దాబుసరి చేతను, కొమరికను తలదన్నే అంతఃపార్టీలచేతను, నిరక్షర కార్యాలలో తీసిపోని చందాపట్టీల చేతను, అధికార వ్యామోహంతో పోటీబడ్డ యుద్ధఫండుచేతను, కుంకాళమ్మ పేరుతో 5వేలు శివుడి పేరుతో వెయ్యి- రామమందిరం పేరుతో 2వందలు- గ్రామం పేరుతో 3వందలు- కైంకర్యమూ లెక్కలుజెప్పని పెద్దల చేతను, ఊరూ-పేరూ లేని మినేకింగ్ కమిటీలచేతను,

"ఎంతో శృంగారమై యున్నాది
లేబూరు పుర
మెంతో వైభోగమై యున్నాది"

ఈలా వున్నవండి పల్లెటూళ్ళు.

-ఢంకావారి.

వడమాల దీపం

"లైట్లు, గరుడగంబాలు, దీపాలు,ఏమీ వీధుల్లో ఎత్తుకొని తిరగ్గూడదు. అట్లాతిరిగితే రు.500 జుల్మానా" అని దండోరా వేయించిన మునసబు పుత్రుడు. తాను గొల్లకంద్రిగకు ఎత్తించుకపొయ్యే లైటుకు అన్వయించదు కాబోలు? బ్లాకౌట్.

చిత్ర సమీక్షా? వ్యక్తి విమర్శా?

జనవాణి

గత 20 సంవత్సరాలుగా నేను మీ పాఠకుడిని. మీ నరనరాలలో రక్తం బదులు కాంగ్రెస్ జీర్ణించుకొని పోయి ప్రవహిస్తుందని, పాఠకులమైన మాకు ఎరుకే. అయినప్పటికీ చిత్ర సమీక్షని, చిత్రాన్ని సమీక్షించటానికి కాకుండా , రాజకీయ ప్రత్యర్థిగా వున్న వ్యక్తిని విమర్శించడానికి ఉపయోగించటం మీ స్థాయికి తగిన పని కాదు. వ్యక్తిని విమర్శించటమే చిత్ర సమీక్ష అనుకుంటే మీ అమాయకత్వానికి నా జోహార్లు.

సాధారణంగా ఏ సినిమా సమీక్ష వ్రాయలన్నా . అందులోని పాత్రలు, పాత్రధారుల గురించి, సంగీతం, కెమెరా పనితనం ,పాటల సాహిత్యం , మాటల సౌరభం, స్క్రీన్ ప్లే, ఎడిటింగ్ , నేపథ్యగానం , బ్యాక్ గ్రౌండ్ సంగీతం, కథ, కథని మలచిన విధానం మరియు చిత్రీకరణ గురించి కనీసం తలా రెండు వాక్యాలైనా వ్రాయనిదే అది చిత్ర సమీక్ష కాదు.

ఆ చిత్ర సమీక్ష లో మీరు ఉపయోగించిన భాష, దాని భావం తెలుసుకొంటె ఎంత కాంగ్రెస్ మనిషైనా చిత్రసమీక్ష వ్రాసేటప్పుడు అవకాశం దొరికింది కదా అని ఒక వ్యక్తిని పత్రికలో చదవటానికి కూడా సభ్యసమాజానికి యిబ్బంది అనిపించే పదజాలంతో మీరు వ్రాసిన వాక్యాలు , ఎదుటి మనిషిని సందర్భంకాని చోట కూడా విమర్శించటానికి యింత దిగజారుతారా అనిపిస్తుంది. దీనికి ఉదాహరణగా మీరు వ్రాసిన సమీక్షలో ఓ మచ్చు తునక

'ఆ నగ్నాంగాల పొంగులు చూసి ఈ పళ్ళూడిన ముసలి పీనుగకు రిమ్మ తెగులు సోకిందేమో. ఆమెని పిసికి పారేశాడు...'

సినిమాలో హీరో పళ్ళూడినాయా, కళ్ళకు గోళ్ళువున్నాయా,పళ్ళు కట్టించుకున్నాడా అన్నది చిత్ర సమీక్షా? ఆ మొత్తం సమీక్షలో మీరు కథ మరియు చిత్రీకరణ తప్పితే యింకే అంశాన్నయినా కనీసం స్పృశించారా? యిక చిత్రంలో అంగాంగ ప్రదర్శన వుంది, యిది బూతుల బుంగ అని వ్రాశారు. గత 10 సంవత్సరాలుగా వస్తున్న సినిమాలలో వేళ్లమీద లెక్క పెట్ట గలిగిన దాదాపు 10 చిత్రాలు తప్పితే ఎందులో అంగాంగ ప్రదర్శన లేదో మరియు బూతులు లేవో చిత్ర సమీక్షకుడు చెబితే వారి ప్రతిభకి అందరం గర్విస్తాం మరియు సంతోషిస్తాం.

నా ఉద్దేశ్యం ప్రతి రామారావు సినిమాని మెచ్చుకోమని కాదు. రాజకీయాలలో రామారావు చేసిన మంచి పనులు, చెడు పనులు వున్నా, విమర్శలకు తావిచ్చినా , భారత సినీ వినీలాకాశంలో శ్రీయుతులు రామారావు, నాగేశ్వరరావు ,రాజ్ కపూర్ వంటి వారలు నటనకి భాష్యం చెప్పి ,నటనకి ఓనమాలు నేర్పిన నటనా దురంధరులు. నటులుగా వారిని విమర్శించటంలో తప్పులేదు. కానీ చిత్రసమీక్ష పేరు పెట్టి వారి వ్యక్తిగతాన్ని మరియు వ్యక్తిత్వాన్ని కించ పరచేదిగా వుండకూడదు.

డి.వి. రాజశేఖర మూర్తి

- కావలి

గూడూరు సినిమా హాళ్ల దోపిడీ

గూడూరులోని కొన్ని సినిమా హాళ్ళు ప్రజలను మరీ దోచుకుంటున్నాయి.

కరవక్ పిలో

N.B.K.R
SCIENCE & ARTS COLLEGE
VIDYANAGAR (VAKADU)
Nellore Dt.

పై కళాశాల వేసవి శెలవుల అనంతరము తే.2-7-1992 ది ఉదయం ప్రారంభింపబడును. బి..ఎ, బి.కాం., బి.యస్సీ.. - యం.పి.సి, సి.పి.జడ్, బి.జడ్.సి, కంప్యూటర్ కోర్సులలో యం.ఎస్.సి.యస్. చేరగోరు విద్యార్థులు ఆఫీసులో రూ.10/- చెల్లించి గాని లేక ప్రిన్సిపల్ , యన్.బి.కె.ఆర్. కళాశాల, విద్యానగర్ 524 413 పేర రూ12/- (యం.ఓ.) M.O. చేసి కాని దరఖాస్తు ఫారములు పొందవచ్చును. పూర్తి చేసిన దరఖాస్తు ఫారములు తిరిగి ఆఫీసుకి చేరు ఆఖరు తేది 27-6-92 ది. విద్యార్థినీ విద్యార్థులకు హాస్టలు వసతి కలదు.

యస్. పద్మనాభరెడ్డి,
కరస్పాండెంట్
యన్.బి.కె.ఆర్. కళాశాల
విద్యానగర్-524 413.

అధికారుల పాలనలోనైనా అనాదరణ తొలగుతుందా?

నెల్లూరు టౌన్ లో విస్తరణ ప్రాంతాల పట్ల దాదాపు దశాబ్దం పైనుంచి మునిసిపాలిటీ ప్రదర్శిస్తున్న నిరాదరణ అధికారుల పాలనలోనైనా నిర్దిష్ఠంతాలని పౌరులు కోరుతున్నారు. పది, పదిహేనేళ్ళకితం నెల్లూరు టౌన్ శరవేగంతో విస్తరించి పోతున్నది. దక్షిణం వైపు ఈ విస్తరణది రాకెట్ స్పీడే! ఒకప్పుడు పెద్దాస్పత్రి ఊరి శివారుగా వుండేది; ఇప్పుడది టౌన్ నడిబొడ్డుగా మారిపోయింది. ఈ విస్తరణ ఇట్లే కొనసాగితే మరొక పదేళ్లకు వెంకటాచలం నెల్లూరులో కలిసి పోయినా ఆశ్చర్య పడాల్సిన అవసరం లేదు.

అయితే దక్షిణం వైపు టౌన్ ఎంతగా పెరుగుతూందో, మునిసిపల్ సౌకర్యాలు అంతగా క్షీణిస్తున్నాయి. అడిగిన వేటల్లా స్ట్రీట్ లైట్లు వేయడం తప్ప మునిసిపాలిటీ ఈ ప్రాంతాలకు చేస్తున్న సదుపాయాలు శూన్యమనడం అరోపణ కాబోదు. గత పదేళ్లలో పాత టౌన్‌కు కొత్త టౌన్‌కు పెట్టిన ఖర్చు లెక్కతీసి, తేడా చూడగల్గితే ఈ వ్యత్యాసం స్పష్టంగా అర్థమౌతుంది. రైలు కట్టకు తూర్పుగా అభివృద్ధి చెందిన కొండాయపాళెం, ఉమ్మారెడ్డి గుంట, భక్తవత్సల నగర్ ప్రాంతాలు కాని; వేదాయపాళెంకు పడమరగా వుండే ప్రాంతాలు గాని తమ పాలనలోని భాగాలని మునిసిపాలిటీ మర్చిపోయిందా అన్పిస్తుంది. పాత టౌన్‌లో ఒక్క సంవత్సరం కూడా నిలవని సిమెంట్ రోడ్లకు కోట్లు తగలేస్తున్నారు తప్ప, ఈ ప్రాంతాలలో కనీసం మెటల్ రోడ్లు వేయడం లేదు. ప్లాట్లు రెడీ చేసేటప్పుడు వ్యాపారులు వేసిన మట్టిరోడ్లతోనే ఏళ్లతరబడి తంటాలు పడుతున్న ప్రాంతాలున్నాయి. ఆ మట్టి రోడ్లు గుంటలు పడి, బావుల్లాగా తయారై, నడక వీలుకానంత దుర్భరంగా తయారౌతున్నా పట్టించుకునే వారు లేరు. సైడు కాలువలు కలగానికి కూడా కన్పించవు. ప్రతి ఇంటి ముందూ ఒక మురుగు నీటి గుంట తప్పనిసరి; అవి దోమలకు సురక్షిత ప్రసూతి కేంద్రాలు. అందువల్లే దర్గామిట్టలో దోమలబాధ అంత అపరిమితంగా వుంది. అవికూడా స్పెషల్ దోమలు — ఈగలంత సైజులో వుంటాయి. కత్తె పులిసిరికాయంత దద్దు లేర్పడుతున్నాయి. అండర్ గ్రౌండ్ డ్రైనేజి ఎటూ కట్టించలేరు — కనీసం సైడు కాలువలైనా ఏర్పరచ వచ్చు కదా?

సింహపురి

మునిసిపాలిటీ నుంచి అందవలసిన సౌకర్యాలలో రోడ్లు, నీళ్ళు, పారిశుధ్యం, పార్కులు, లైబ్రరీలు, ఆటస్థలాలు, ఆఖరకు చెత్త తొట్లతో సహా వేటినీ విస్తరణ ప్రాంతాల ప్రజలు పొందలేక పోతున్నారు. నోరు కల్గిన కౌన్సిలర్లున్న చోట్ల తప్ప, ఇతరత్రా అంతా మునిసిపల్ నిరాదరణకు గురౌతున్నాయి. ఇప్పుడు కౌన్సిల్ లేదు. అందువల్ల దంగలు ఊళ్ళు పంచుకున్నట్లు ఉన్న నిధులు వార్డుల దామాషాన పంచి పెట్టనవసరం లేదు. అధికారులు టౌన్‌లోని సమస్యలపై సమగ్ర అధ్యయనం జరిపి, ఎక్కడెక్కడ ఏఏ అవసరాలు లోపించాయో గుర్తించి, ఉన్న కొద్ది నిధులను వాటికి వెచ్చించ గల్గితే టౌన్ అభివృద్ధిలోని అసమతౌల్యం తొలగుతుంది.

కూల్‌డ్రింక్స్ సంఘం

నెల్లూరు టౌన్ కూల్‌డ్రింక్స్ అంగళ్ళ సంఘానికి నూతన కార్యవర్గం ఎంపికైంది. అధ్యక్షుడుగా శ్రీ ఎం.డి. బాబు, ఉపాధ్యక్షుడుగా శ్రీ పి.బాబు, కార్యదర్శిగా శ్రీ ఆర్. కన్నప్ప, కోశాధికారిగా శ్రీ ఎస్.కె.గౌస్ మొహిద్దీన్, కార్యవర్గ సభ్యులుగా శ్రీ ఎస్.కె. గఫూర్, ఎం.వేణుగోపాల్, ఎం. సుధాకర్, ఎం. పెంచలయ్య, ఎన్. సుధాకర్ నియమితులయ్యారు.

జీవితవిద్య అధ్యయన సంస్థ

పిల్లలకు పాఠ్యపుస్తకాలతో పాటు జీవిత విలువలు బోధించడం కోసం 'జీవిత విద్యా' అధ్యయన శిక్షణ సంస్థ ఒకటి ఏర్పడింది. ఇటీవల టౌన్ హాల్‌లో దీని ప్రారంభోత్సవ సభ జరిపారు. వి.ఆర్. కాలేజి ప్రిన్సిపల్ శ్రీ రామచంద్రరావు అధ్యక్షించారు; జేమ్రప హైస్కూలు హెడ్మాష్టరు శ్రీ రాధాకృష్ణారెడ్డి జ్యోతి వెలిగించారు. శ్రీమినా, శ్రీ పి.వి. రవీంద్రబాబు, సంస్థ వ్యవస్థాపకుడు శ్రీ పి. రమణయ్య మాట్లాడారు.

విద్యుత్ పోటీలలో నెల్లూరు ఫస్ట్

రాష్ట్ర విద్యుత్ బోర్డు ఇటీవల నిజామాబాద్‌లో నిర్వహించిన రాష్ట్రస్థాయి సాంస్కృతిక పోటీలలో నెల్లూరు ఉద్యోగులు ఫస్ట్ ప్రైజులు కొట్టేశారు. నాటికల పోటీలలో, నెల్లూరు ఆపరేషన్ సర్కిల్ సిబ్బంది ప్రదర్శించిన 'యత్ర నార్యస్తు పూజ్యంతే' ఉత్తమమైనదిగా ఎంపికైంది! శ్రీవెన్నెలకంటి రాజేశ్వర ప్రసాద్ దీని రచయిత. ఇందులో నటించిన శ్రీ పి.ధనుంజయ ఉత్తమ నటుడుగా, శ్రీ కె.రాజగోపాల్ ఉత్తమ

కొరవ 9 పేజీలో

సణుగుడు

* ముఖ్యమంత్రిగారూ — ఈ లాటరీ మహామ్మారి నుంచి పేద ప్రజలను రక్షించండి!

* నీచ సంస్కృతిని ప్రేరేపిస్తుంటే చూస్తూ సహించాలా?

డైలీ లాటరీలు, కాటన్ మార్కెట్ కంటే హీనంగా ప్రజలను దోచుకుంటున్నాయి; తిరునాళ్లలో డైమండ్ డబ్బాల కంటే దారుణంగా క్షవరం చేస్తున్నాయి; విషవ్యాధి వలె పీడిస్తున్నాయి. ఈ మహమ్మారిని ఎవరు కనిపెట్టారో, ఎవరు వ్యాపింప జేశారో తెలియదు కాని — అది పేద ప్రజల బ్రతుకులలో చిచ్చుపెడుతున్నది; వారిలో అల్ప సంపాదనా వ్యామోహం పెంచి, సవనాడులూ క్రుంగదీస్తున్నది.

రిక్షాలు త్రొక్కేవాళ్లు, మూటలు మోసేవాళ్లు, కిళ్లీ బంకులు నడుపుకునే వారు, దిన కూలీపై బ్రతికేవారు, అంగళ్లలో చిన్న చిన్న ఉద్యోగాలు చేసుకొనే వారు, ఇళ్లలోని ఆడవాళ్లు కూడా మధ్యాహ్నమయ్యేసరికి ఎవరో హిప్నటైజ్ చేసినట్లు లాటరీ అంగళ్లకు తరలి పోతున్నారు. పొద్దుట నుంచి సంపాదించినదంతా ఆ చిత్తు కాగితాలకు ధారపోస్తున్నారు; సంసారాలు నాశనం చేసుకుంటున్నారు. నెల్లూరు ట్రంకురోడ్డు — మధ్యాహ్నం 3 గంటల సమయంలో నడవడానికి వీలులేనంతగా కిటకిటలాడి పోతూంది ఈ అమాయక జనంతో! ఫలితాల కోసం చాతకపక్షుల్లా వారిలాగా ఎదురు చూస్తుంటారు వీరు. సాయంత్రమయ్యే సరికి చించి పారేసిన లాటరీ టిక్కెట్లు ఒక ట్రక్‌లోడ్‌కు సరిపడా వుంటున్నాయి. దినమంతా కష్టపడి సంపాదించిన సొత్తు చిత్తు కాగితాల క్రింద మారిపోతున్నది. అప్పులు చేసి టిక్కెట్లు కొన్నవారు ఆత్మహత్యలకు పాల్పడే పరిస్థితి ఏర్పడుతూంది.

లాటరీ టిక్కెట్ అంటేనే జూదం; ఈ డైలీ లాటరీలు ఆ జూదాన్ని జాడ్యంగా మార్చిపారేశాయి. ప్రజల బలహీనత లపై ఇంత వికృతంగా దాడిచేస్తూ, కొంపలార్పుతున్న ఈ మహమ్మారిని ప్రభుత్వం ఎట్లా అనుమతిస్తున్నదో అర్థమే కావడం లేదు. పత్రికలలో ప్రకటన లిచ్చి బహిరంగంగా దోపిడీ చేస్తుంటే ఎందుకు సహిస్తున్నదో

దోతేంద్ర

బోధపడడం లేదు. దీనికి చట్టపరమైన సమ్మతి ఎవరిచ్చారో, ఎందుకిచ్చారో తెలియడం లేదు. దేశవ్యాప్తంగా నిత్యం లక్షలాది పేద కుటుంబాలలో చిచ్చు పెడుతుంటే ప్రభుత్వం వినోదం చూడడం సహించరాని విషయం.

ముఖ్యమంత్రి గారూ — కనీసం మన రాష్ట్రం లోనైనా ఈ దుర్మార్గపు దోపిడీని తక్షణం ఆపండి! ఒక్క రోజు ఆలశ్యం చేయకుండా నిషేధం విధించండి! అల్పసంపాదనపై అత్యాశకు పోయి సర్వనాశనమౌతున్న కాపురాలను నిలబెట్టండి.

* * *

సమ్రాట్ అశోక పై రెండువారాల క్రితం నేను చేసిన సమీక్ష చాలా మంది తెలుగుదేశం అభిమానులకు మనస్తాపం

కొరవ 9 పేజీలో

☆ సంస్మరణ ☆



మాకు అత్యంత ఆప్తుడు
మా మంచి కోరిన మంచి మనిషి

గడ్డం పెంచల రెడ్డిగారు

పరమపదించి 19-6-92
నేటికి సంవత్సరం పూర్తయింది
ప్రథమ వర్ధంతి
సందర్భంలో వారి ఆత్మకు చిరశాంతిని కలుగజేయమని
భగవంతుని ప్రార్థిస్తున్నాము.

డా. కె. పుల్లయ్య
డా. కె. మల్లికార్జున్
శ్రీహరి క్లినిక్
శ్రీనివాస అగ్రహారం
నెల్లూరు—ఫోన్: 29075

యస్. యస్. సోము
నటరాజ్ హేర్
కటింగ్ సెలూన్
బృందావనం
నెల్లూరు.

పాత కాలపు స్నేహానుబంధాలకు చిహ్నం బుల్లయ్య



రాష్ట్ర విద్యాశాఖాధికారిగా, ఆంధ్రవిశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్‌గా, ఇతర అనేక హోదాలలో, అన్నిటికంటె ముఖ్యంగా, స్నేహ సింధువుగా మిత్ర అభిమాన బృందం గలిగిన ఎల్. బుల్లయ్య హైదరాబాదులో దివంగతులయ్యారు. ఇటీవలి సంవత్సరాలలో ఆయన అజ్ఞాతంలో వుంటుండినారు.

ఆ రోజుల్లోనే చకచక వున్నత స్థితికి ఎదిగిన కొద్దిమంది హరిజనుల్లో బుల్లయ్య గారూ ఒకరు. జిల్లా విద్యాశాఖాధికారిగా వుద్యోగం ప్రారంభించి, వైస్ ఛాన్సలర్ వంటి విద్యావేత్తల లంకరించ వలసిన పదవిని అధిష్ఠించిన అదృష్టశాలి బుల్లయ్యగారు. జిల్లా విద్యాశాఖాధికారిగానే నాకు మొదటి పరిచయం; అందువల్లనే డి.ఇ.ఓ. గా వుద్యోగ జీవితాన్ని ప్రారంభించాడంటున్నాను; అంతకు ముందు వేరే ఏదైనా వుద్యోగంలో వుండినాడో ఏమో తెలియదు.

బుల్లయ్య తెనాలి తాలూకా వాడైనా, నెల్లూరుతో గాఢానుబంధం గల వ్యక్తి. నెల్లూరులో డి.ఇ.ఓ గా వుండగా ఆయనకు వివాహమైంది; శ్రీమతి సంయుక్త హరిజనేతర యువతి. వారిది వర్ణాంతర వివాహం. అందువల్లనే నేమో స్వర్గీయ పొణకా కనకమ్మ గారు ఈ నూత్న దంపతులకు కస్తూరి దేవి విద్యాలయంలో ఉపాహార విందు చేసి ఆశీర్వదించినట్లు జ్ఞాపకం. ఆ అభినందన వుపాహారవిందును కనకమ్మ గారే ఏర్పాటు చేశారో, మరెవరైనానో నేను ఖచ్చితంగా చెప్పలేను; ఆమేనని జ్ఞాపకం; నలభై ఏళ్లకు ముందు సంగతి కదా!

పాతజ్ఞాపకాలు కొత్త అనుభవాలు

అన్యోన్యమైన బుల్లయ్య — శ్రీమతి సంయుక్త గార్లకు నెల్లూరులో మూడు కుటుంబాలతో గాఢమైన స్నేహ సంబంధం వుండేది. దాన్ని కేవలం స్నేహితం అనలేము; సన్నిహిత బాంధవ్య మనే అనవచ్చు. ఎ.సి. సుబ్బారెడ్డి — బుల్లయ్య గార్ల మధ్య సంబంధం గురుశిష్య, తండ్రి తనయులు, అన్నదమ్ముల మధ్య వుండే భక్తి గౌరవ అనురాగమ యమైందో, అంత కంటె ప్రగాఢమైందో నేను చెప్పలేను. ఎ.సి. బుల్లయ్యను ఒక అధికారిగా చూచే వాడు కాదు; ఒక ఆత్మబంధువుగానో, కుటుంబ సభ్యుడుగానో పరిగణించేవాడు. అతని కోసం తన రాజకీయ భవిష్యత్తు ఏమైనా సరేనన్న ధోరణిలో ఎ.సి. సుబ్బారెడ్డి గారు వ్యవహరించిన సందర్భం ఒకటి నాకు గుర్తుకు వస్తున్నది. 1957 - 58 ప్రాంతమై వుండవచ్చు; ఎ.సి. నెల్లూరు శాసన సభ్యుడు; ఓల్డు ఎం.ఎల్.ఏ క్వార్టర్లలో ఒకటో నంబరు క్వార్టరు ఆయనది; అది ఆ రోజుల్లో రాజకీయ

కొరవ 8 పేజీలో

నెల్లూరు ఎమ్మెల్యేలు

వివాదాస్పదుడు

అద్వానిరాక

భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు పార్లమెంటరీ పార్టీ నాయకుడు శ్రీ ఎల్‌కె అద్వానీ 22తేది నెల్లూరు వస్తున్నారు. జిల్లా బిజెపి మహానభ కార్యక్రమం; పాయంత్రం 6.30కి విజయ్ కాలేజీలో బహిరంగ సభ జరుగుతుంది. వెంకయ్యనాయుడాది రాష్ట్ర నాయకులు పాల్గొంటారు.

సాధారణంగా ఎన్నికల సమయంలో తప్ప జాతీయ స్థాయి ప్రతిపక్ష నాయకులు నెల్లూరు వంటి టౌన్‌లకు రారు. బిజెపి సిద్ధాంతాలెట్లున్నా, అద్వానీ మంచి వక్త జాతీయ రాజకీయాల గురించి ఏమి చెప్తారో , వింటాం!

కలెక్టరు

పది రోజుల ముస్సోరీ విడిది తర్వాత కలక్టరు శ్రీ కె.రాజు ఈ రోజు(19తేది) తిరిగి నెల్లూరు వస్తున్నారు.

రాజు గారికి నెల్లూరులో వుండే క్షణం విశ్రాంతి వుండదు. పొద్దున ఆరు నుంచి రాత్రి పన్నెండు వరకు యంత్రం వలె పని చేస్తూనే వుంటారాయన. ఐఎఎస్ శిక్షణ లోనే ఆ ఓర్పు , ఓపికలు వంటబట్టాయో ;లేక వ్యక్తిగతంగా అభివృద్ధి చేసుకున్న పద్ధతులాల్ తెలియదు గాని , రాజు గారి వంటి కలెక్టరును ఇటీవలి కాలంలో ఎప్పుడూ చూడలేదు మనం. ఈ పదిరోజులైనా ముస్సోరీలో ప్రశాంతంగా గడిపి వచ్చారో, లేక అక్కడ కూడా ఏదో ఒక ప్రాజెక్ట్ రిపోర్టు తయారీలో మునిగిపోయారో వచ్చిన తర్వాత విచారించి చెప్తాం.

నెల్లూరు బంద్

కేంద్ర ప్రభుత్వ ఆర్థిక విధానాల పట్ల నిరసనగా కేశవ్రాపురం జరిగిన బంద్‌లో భాగంగా 16తేది నెల్లూరు లోనూ అంగళ్ళు మూతపడ్డాయి. మధ్యాహ్నం వరకు పాక్షికంగా స్తంభించింది. సిపిఎం పథ్యులే బంద్ నిర్వహణలో ప్రధాన పాత్ర వహించినట్లున్నారు. తెలుగుదేశం ప్రమేయం పెద్దగా కూడా కన్పించలేదు.

సివి శేషారెడ్డి

ప్రజా సన్నిహిత యాత్ర

నెల్లూరు ఎమ్మెల్యే శ్రీకెకె రెడ్డి పాదయాత్రలు చేస్తుంటే , సర్వేపల్లి ఎమ్మెల్యే శ్రీ సివి శేషారెడ్డి ప్రజానన్నిహిత యాత్రలో నిమగ్నులై వున్నారు. జనంతో కలిసి వుండడానికి , జనం తమను మరచిపోకుండా వుండడానికి ఎట్లో తంటాలు పడాలి కదా!

సముచితమైన సూచన

హరిజనులకు పిత్రుసమానులుగా చెప్పుకో దగిన కీశే. ఏనుగ పట్టాభిరామరెడ్డిని వారు విస్మరించడం దురదృష్టకరమని, ఆయన పార్టీలకు అతీతంగా హరిజన యువకులు పూజింప దగిన వ్యక్తి అని, ఎటా ఆయన జన్మదినమహోత్సవాన్ని జరపడం, వారి చిత్రపటానికి ఒక పూలమాల వేసి నివాళులర్పించడం వారి కనీస కర్తవ్యమని - ఉద్యోగరీత్యా ప్రస్తుతం హైదరాబాదులో వుంటున్న నెల్లూరీయురు శ్రీ ఆర్.సురేంద్ర నాథ్ కోరుతున్నారు.

ఇది ఎంతో సముచితమైన సూచన. ఏనుగ పట్టాభిరామిరెడ్డి గారు తన జీవితాన్ని హరిజనోద్ధరణకు అంకితం చేసిన విస్పష్టమైన వ్యక్తి. ఆయన నెల్లూరులో రాజాల్ల పాటు నిర్వహించిన పాత్రలలో హరిజన యువకులు ఎందరో, ఎన్నో వేలమంది విద్యావంతులైనారు. వీళ్ళంతా వున్నత విద్యావంతులై కలెక్టర్లు, ఇంజినీర్లు మున్సిఫ్ అనిక వున్న తోడ్పాగాలను పొందారు. పట్టాభిరామిరెడ్డి గారి పాత్రలు హరిజన విద్యార్థులకే కాదు. సమీపాన నెల్లూరు వచ్చే హరిజనులందరికీ రాత్రి పూట బస వసతిని, భోజన పాకర్యాన్ని కల్పించిన సంస్థ. అంతటి ఉదారమూర్తి, త్యాగశీలి ఆయన. ఒక్క మాటలో చెప్పాలంటే తన సర్వస్వం హరిజనాభ్యుదయానికి ధార బోసిన మహనీయుడాయన. అటువంటి హరిజనోద్ధారకుణ్ణి మరచిపోవడం విచారకరం కాదు; అపచారమే! ఇకనైనా నెల్లూరు హరిజనులు శ్రీ సురేంద్రనాథ్ సూచనను పాటించడం ధర్మం.

అటెమి దురదృష్టమోగాని, హరిజన యువకులు, ముఖ్యంగా విద్యావంతులైన హరిజన యువకుల ధోరణి సమంజసంగా వుండరంలేదు. హరిజనుల అభివృద్ధికి అనిర్వచనీయంగా కృషి చేసిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్. అందులో భిన్నాభిప్రాయం లేదు. కాని వారి అభ్యున్నతికి తపస్సు చేసినవారు, అహర్నిశం పాటుబడిన వారు, సమాజంలో హరిజనులకు సమాన గౌరవ ప్రతిష్టలు కల్పించడానికి కష్టపడిన వారు - ఇతరులెవ్వరూ లేరా? హరిజన యువకులకు హరిజనేతర హరిజన నాయకులు గుర్తుకు రారా? గాంధీజీ వంటి వారుకూడా వీరికి తలవుకు రారా? కనపడరా? ఇది ఆరోగ్యకరం కాదు. సంఘంలో ఒకరుగా సంలీనమైపోవడానికి ఇది మార్గం కాదు. రాజకీయ నాయకుల స్వార్థానికి తమకు తాముగా హరిజన యువకులు కరుకట్టిన తళ్ళాన్ని అలవరుచుకోవడం, తమకు తాము ఇతరులందరికీ దూరం కావడం ఎంత వరకు తమకు, సంఘానికి, దేశానికి శ్రేయస్కరమో విశాల దృక్పథంతో ఆలోచించడం అవసరం.

కోవూరులో

భయం ... భయం

కోవూరులో ఇటీవల వరుసగా జరిగిన దంగతనాలు, దోపిడీలు, దొరన్నాలు, మానభంగాలవల్ల పౌరులు భయభ్రాంతులైవున్నారని, ఏక్షణంలో ఏమి జరుగుతుందేనని ఆదిరి పోతున్నారని; కాని కోవూరు సబ్‌యిన్‌స్పెక్టరు వీటిని అరికట్టి, ప్రజలలో విశ్వాసం కల్పించుటకు బదులుగా చెప్పుకోబోయే వారి పట్ల దురుసుగా వ్యవహరిస్తున్నారని, నెల్లూరులో కావురం, కోవూరులో ఉద్యోగం, అయినందువల్ల ఆయన తన విధులను సక్రమంగా నిర్వహించలేకుండా వున్నారని ఆయన్ను బదిలీ చేసి, వేరొకర్ని వేసి ప్రజలలో నిబ్బరం కల్పించాలని ఉప సర్పంచ్ శ్రీ కె. చంద్రమోహన్ రెడ్డి ప్రభృతులు ఎస్.పి. గారికి ఒక నివేదిక పంపుకున్నారు.

ఇందులో సర్పంచ్ కూడా సంతకం పెట్టివుంటే బాగుండేది. చంద్రమోహన్ రెడ్డి కమ్యూనిస్టుకావచ్చు; కాని ఆ నివేదికలోని అంశాలలో కొంత యదార్థం ఉంది. పొలంలో కావురమున్న ఒక గిరిజన వివాహాన్ని మానభంగం చేశారని గత వారం ఇచ్చాము. అటెవిధంగా చేలోకి పోతుండిన ఒకరైతును గాయపరచి, అతని రిస్టువాచీని పారవేసి బంగారు ఉంగరం ఎత్తుకుపోయారు. ఇళ్ళోకూడా జటువంటివెన్నో. ప్రజలలో భయం ఏర్పడినపుడు పోలీస్ తగిన చర్యలు తీసుకోవాలి. జటువంటి భద్రతా చర్యలు తీసుకున్నారని అభిప్రాయం ప్రజలలో లేదు. సైగ ఎస్ఐ గారి ప్రజాసంబంధాలు కూడా పరసంగా వున్నట్లు లేదు. ఆయనే కాదు , ఆ స్టేషనులోని కానిస్టేబుళ్ళ మాటకూడా కాలుగానే ఉంది. ఇవన్నీ జటుంచి - ఎస్ఐ ఇక్కడ కావురం లేకపోవడం ఏమిటి?

ఎస్పి గారు విచారించ దగిన విషయమ ఇది.

ఉత్తపుణ్యానికి

ప్రాణం తీశాడు

నెల్లూరు, నుటిదారిపేటలో 18 తేది ఉదయం వెల్లపు చిట్టిబాబు(20) అనే యువకుడ్ని ఒక రిక్షావాలా ఉత్తపుణ్యానికి పొడిచి చంపాడు. చిట్టి బాబుది శెట్టిగుంట రోడ్డు. లారీ యజమాని తండ్రితో కలిసి , క్లైర్లు రిపేరింగ్ చేయించుకోవడానికి సైకిల్‌పై వస్తుండినాడట. ట్రాఫిక్ రద్దిలో ఆ సైకిల్ ఒక రిక్షాను గుద్దుకున్నది. దానికి కోపగించి రిక్షావారు వెంటనే చిట్టబాబును కొట్టారట. వెనుక కూర్చుని వుండిన తండ్రి , వారిని వారించ బోయారట. ఇంతలోనే వారు బొర్డులో నుంచి కత్తితీసి, హఠాత్తుగా చిట్టిబాబు పొట్టలో పొడిచారట. అంతే, క్షణాల్లో ప్రాణం పోయింది.

కారణం లేని హత్య ఇది.

రిక్షావాడి ఆదిలాబాద్ జిల్లా నిర్మల్ దగ్గర గోపాల్ పేట అట ఇక్కడ రిక్షా తొక్కుకుంటుండినాడట. ఆతని బొర్డులో కత్తి ఎందుకు వుండింది , ఉత్తపుణ్యానికి హత్య చేసింత క్రూరత్వం కల్గినవారు నెల్లూరుకు ఎందుకు వచ్చివుండినాడో తెలియదు. ఇతరత్రా ఏదైనా నేరాలతో సంబంధమున్నదీ లేనిదీ తెలియదు. పాపిని పారిపోతుంటే రోడ్డుపై రోయి వారే తరిమి పోలీసుకు పట్టిచ్చారు.

నెల్లూరులో రిక్షావాళ్ళ దుర్మార్గాలు పెరిగి పోతున్నాయి. తమిళనాడు నుంచి వస్తున్న వారితో మరీ సమస్యగా వుంది. సారాయి స్రీగా లభిస్తే ప్రదేశం కావడంతో వేల సంఖ్యలో తరలి వస్తున్నారు. కేవలం రిక్షా తొక్కుతూనే పర్యాలేదు. క్రిమినల్సు, తమిళనాడు పోలీసును తప్పించుకొని తిరిగే నేరస్తులు , ఎంగలు సైతం రిక్షావాలా వేషంలో నెల్లూరులో దిగుతున్నారు. రావడం, పరిరోజులు టౌన్‌లో రిక్షాలో తిరగడం, ఏదో ఒక నేరం చేసి వెళ్ళి పోవడం అలవాటైపోయింది. స్థానికులుకాక పోవడంతో వారు ఎవరికీ భయపడరు. అడ్రసు లేని వారు కావడంతో వారిని అదుపు చేయడం ఎవరి తరమూ కావడం లేదు. ప్రభుత్వం ఏదో ఒక ఆలోచన చేసి,

కొరవ 6 పేజీలో

రవీంద్ర కవీంద్రుని ఆశయాలకోసం వెలువడిన కాంతి పుంజం

రాగూర్ విద్యానికేతన్

రెసిడెన్షియల్ తెలుగు మీడియం హైస్కూలు

(Reg.No. 15/91) న్యూమిలిటరీ కాలనీ (నిప్పోదగ్గర) నెల్లూరు-4.

* క్లాసులు 1నుండి 10వ తరగతి వరకు. * విశేష అనుభవం కలిగిన అధ్యాపకులచే బోధన. * సంగీతం, నాట్యం, వీణలో ప్రత్యేక శిక్షణ.
* చక్కటి హాస్టలు వసతి * అనుభవజ్ఞులైన డాక్టర్లచే వైద్యసౌకర్యము.
* వ్యాన్/రిక్షా వసతి కలదు.

మీ బిడ్డల భవిష్యత్తును తీర్చిదం కోసం ప్రారంభించబడిన పాఠశాల ఇది. ఈ నదవకాశాన్ని వినియోగించుకోండి. మీ బిడ్డను తీర్చిదిద్దడానికి మీకు అవకాశాన్ని కలిగించండి.

ప్రభుత్వ అనుమతి త్వరలో పొందనున్న సంస్థ
వెంటనే మీ సీటును రిజర్వు చేసుకోండి. అడ్మిషన్లు ప్రారంభించబడినవి.

స్కూల్ ప్రారంభం 25-6-92

బి. వెంకటేశ్వరరెడ్డి, BA., B.Ed.,
(రిటైర్డు హెడ్‌మాస్టర్)
కరస్పాండెంట్.

భారతీయ ఆదిమ జాతిసేవా సంఘం - న్యూఢిల్లీ

స్త్రీలు - బాలికల శరణాలయం

27/1334 క్యోతినగర్- వేదాయపాళెం - నెల్లూరు - 524 004.

(SHORT STAY HOME FOR WOMEN & GIRLS)

* సంఘములో అత్యాచారమునకు గురై వంచించ బడిన బాలికలు, యువతులు
* కుటుంబంలోని వారితో పొసగక నిత్యం బాధలకు గురి కాబడుతున్న యువతులు.
* కట్నం ఇతర వివాహ సంబంధమైన విషయంములతో కష్టములనుభవించు వారు

15-35 సంవత్సరముల మధ్యనున్న పై స్త్రీలు మా శరణాలయంలో చేరి మీ కాళ్ళమీద మీరు నిలబడే శక్తిని పొందండి.

ఉచిత భోజనం, గృహవసతులతో పాటు కుట్టు, అల్లికలు, చిత్రలేఖనము మొదలైన హస్తకళలు కూడా నేర్పబడును. అన్ని వివరాలు సూపర్నింటు వారిని స్వయంగా కలసి తెలుసుకోండి

డాక్టర్ కె. రాజమ్మ.
చిన్నపిల్లల డాక్టర్
సూపరింటెండెంట్ - షార్ఓస్టహోమ్.

సాయిజి మార్బుల్స్

ఫోన్స్:29355. దర్గామిట్ట పోస్టాఫీసు ఎదురుగా-నెల్లూరు

అత్యుత్తమ క్వాలిటీ	ఎక్కువ రకాలు	తక్కువ ధరలు

* రకరకాల రాజస్థాన్ 'మకరానా' మార్బుల్స్
* రాజస్థాన్ మార్బ్లో టైల్స్- ఎలివేషన్లకు , సిట్‌ఔట్, బాత్‌రూమ్, కిచెన్, పూజ రూములకు
* సిరామిక్ టైల్స్ ధరలకే మార్బుల్ టైల్స్
* షోరూము కౌంటర్స్‌కు ప్యూర్ వైట్ - బార్‌లకు టేబుల్ టాప్స్

FOR All VARIETY GRANITES.

ONIDA

అథిరెడ్డి డీలరు

శ్రీదేవీ ఏజన్సీస్

కార్పొరేషన్ బ్యాంకు ప్రక్కన, ట్రంకురోడ్డు, నెల్లూరు. ఫోన్: 25994

ప్రభుత్వ ఉద్యోగులకు ఋణ సౌకర్యము కలదు

చందాదారులు

సంవత్సర చందా రూ. 75.00

ఆరు నెలలకు రూ. 40.00

విడి ప్రతి రూ. 1.50

అన్ని స్కూళ్ళ మరియు కాన్వెంట్ల యూనిఫారం వస్త్రములకు

BINNY

షాప్‌సాగర్

కాపువీధి- నెల్లూరు

ఫోన్: 28095

కొట్టు అమ్మబడును

నెల్లూరు టౌన్, చిన్న బజార్లో కలకమహాల్ ఎదురుగా డోర్ నెం. 13/668 గల కొట్టు అమ్మబడును.

వివరములకు:

Md. Rafiuddeen & Md. Gayasuddeen

2/9/14, మేదరవీధి, కావలి

గుడివాడ మునసబు కోర్టులో

విజయవాడ సబ్‌కోర్టులో OS 440/82 EP 7/91.

DHR- తెనాలి బ్యాంకు, గాంధీ నగరం, విజయవాడ.

JDR- 2)పొట్లూరి రత్నాకరరావు

ఈ వెంబడి 2nd Jdr వారి [illegible] ఈ వెంబడి షెడ్యూలు ప్రాపర్టీ కోర్టు వారిచే 30-6-92 తేదీన వేలం వేయబడును. కావున [illegible] వారు వచ్చి వేలం పాటను పాడుకొనేది.

షెడ్యూలు.

Properties situated in Krishna District of Gudivada Sub Registrar, Saidipudy village as bounded hereunder:

1 Rs 38/3 Ac 0.13 or 0.52 Hects. Pora in wet land.

2 Rs 59/1 Ac 3.40 or 1-774 Hects. of 3-54 Hect. seri wet land boundaries:

East - The land of Ch. Satya narayana. South- The irrigation Channel in the land of Ch. Lakshmamma West - Irrigation Channel North- The land in R.S. 38/1 Item-I mentioned above Dhrs Value- Item -1 Rs 1300/- Item-2 Rs. 3500/- Aminas Value- Item -1 Rs 5200/- Item -2 Rs 136000/-

No encumbrances Free of encumbrances గావేలం వేయవలెను.

A.V. SivaRam BA., LLB., Advocate

PHILIPS ఫిలిప్స్ టెలివిజన్ టి.వి.లు ఫిలిప్స్ రేడియోలు మరియు టూ ఇన్ వన్‌లు

అధికృత డీలర్స్

SS పాయింట్స్

17/125, [illegible] బ్యాంక్ [illegible], [illegible], నెల్లూరు

నెల్లూరు ముచ్చట్లు

[illegible] వైపు [illegible] ట్రాన్స్‌పోర్టు వారి [illegible] క్రమబద్ధీకరించడం అవసరమన్పిస్తుంది.

డాక్టర్ల బంద్

నేడు (20తేది) నెల్లూరులోని డాక్టర్లందరూ తమ ఆస్పత్రులు మూసివేసి [illegible] పాటించబోతున్నారు. కృష్ణాజిల్లా గుడివాడలో దాసరి సుబ్రహ్మణ్యం [illegible] అనే డాక్టర్‌పై ఒక రోగి బంధువులు దాడి చేసి [illegible] నిరసనగా ఈ బంద్ పాటిస్తున్నారట. చికిత్స విషయంలో ఆ డాక్టరుకు, రోగి బంధువులకు ఏదో [illegible] ఈ అఘాయిత్యానికి పాల్పడ్డారట.

పత్రికలో వైద్యులకు [illegible] ప్రజలను చైతన్యం చేయడానికి నిర్వహిస్తున్న ఈ బంద్‌ను [illegible] చేసుకోవలసిందిగా కోరుతున్నారు డాక్టర్ [illegible] శేషారెడ్డి, డాక్టర్ పి.శ్రీనివాసులురెడ్డి.

అపోలో శిబిరాలు

అపోలో ఆస్పత్రి సేవలను ప్రజలకు మరింత చేరువ చేయడం కోసం గ్రామాలలో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించాలని సంకల్పిస్తున్నారు. అన్ని రకాల స్పెషలిస్ట్‌లను ఈ శిబిరాలకు పంపుతారు. ఆస్పత్రి మెడికల్ డైరెక్టర్ డాక్టర్ ఎన్. చంద్రశేఖరరెడ్డి 18తేది ఉదయం ఈ విషయం ప్రకటించారు. శిబిరాలలో శస్త్ర చికిత్సలు మాత్రం చేయరు. అనారోగ్యకర వాతావరణంలో ఆపరేషన్లు చేయడం వల్ల తలెత్తే సమస్యలు నివారించడానికి ఈ నిర్ణయం తీసుకున్నారు. తొలి శిబిరం 21తేది ఉదయం సంతపేటలోని సెయింట్ జాన్స్ స్కూలు ఆవరణంలో జరుగుతుంది. శిబిరాలలో వైద్యసలహా పొందిన రోగులు తమ ఆస్పత్రికి చికిత్సకు వస్తే 15శాతం వరకు రాయితీ ఇస్తారట.

నెల్లూరులో ఎయిడ్స్ పరీక్షలు

ఎయిడ్స్ రోగం సోకిన రోగులకు వ్యాధి నిర్ధారణ చేసేందుకు నెల్లూరు అపోలో ఆస్పత్రిలో ప్రత్యేక విభాగం ప్రారంభిస్తున్నారు. దీనికి కావలసిన మందులు ప్రభుత్వమే సరఫరా చేస్తున్నది. రాష్ట్రంలో ఎయిడ్స్ పరీక్షలు మద్రాసు, బొంబాయి వంటి సిటీలలో [illegible]. ఆ సౌకర్యం నెల్లూరుకు తెచ్చిన 'అపోలో' కు అభినందనలు. అయితే నెల్లూరులో ఇప్పటికైనా ఎయిడ్స్ పేషెంట్ ఉన్నారా?

వెంకటగిరి బాలికను చంపింది తండ్రేనా?

వెంకటగిరి సమీపంలోని అమ్మపాళెం దగ్గర అనుమానాస్పద పరిస్థితిలో మృతి చెందిన మూతెల్ల పనికందు భవాని -మృతి పట్ల రోజుకొక వదంతి వినవస్తోంది. ముందు ఈ అనాథయిన బాలికపై ఎవరో అత్యాచారం చేసి చంపినట్లు గాలివార్త వచ్చింది. ఆ తర్వాత క్షుద్ర విద్యల కోసం నరబలి చేశారన్నారు. అయితే తాజాగా తెలుస్తున్న సమాచారాన్ని బట్టి ఆ పనికందును ఆమె తండ్రే చంపి వుంటాడన్న అనుమానం వ్యక్తమౌతున్నది. ఆ పాప ఆకస్మిక సంబంధ ఫలితమని అతగాడికి అనుమానమని, దానిపై కుటుంబంలో పేచీలున్నాయని, ఆ అనుమానంతోనే అంతం చేసి, చంపి రోడ్డు ప్రక్క పారేసి వుంటాడని వదంతి. పోలీసు సమగ్ర

5 పేజీ తరువాయి

[illegible] జరిపితే గాని విషయం బయట పడదు.

శివశక్తి టోపీలో- తప్పు ప్రజలదేలే

వెంకటగిరిలో 'శివశక్తి' పేరుతో కొందరు తమాషాగాను వ్యాపారాలు చేసేందుకు 20 లక్షలు టోపీ వేసి ఉడాయించారు. జనం ఎంత మోసపోయినా ఈ సంఘటనను బట్టి అర్థం చేసుకోవచ్చు.

పదేళ్ళ క్రితం రాష్ట్ర వ్యాప్త ప్రచారం పొందిన విజయవాడ 'సత్యగిరి' తరహాలో ఏడాది క్రితం వెంకటగిరిలో 'శివశక్తి' ఏర్పడింది. ఫ్యాన్లు, టీవీలు, సైకిళ్ళాది వస్తువులన్నింటినీ అసలు ధరలో సగానికంటే తక్కువ ధరకే ఇస్తామని ప్రచారం చేశారు. దీనిపై పోలీసులు ప్రజలను హెచ్చరికలు చేశారు. ఒక సారి ఆ వ్యాపారులను అరెస్టుచేసి భయ పెట్టారు. కరపత్రాలు పంచి పెట్టారు. అయినా జనానికి ఆశ చావలేదు. ఏదో ఒక రోజు మోసం జరగక తప్పదని తెలిసి కూడా వెర్రిగా వారికి అడ్వాన్సులు చెల్లించారు. ఒక వారమంతా వచ్చిందంటే 11తేది రాత్రి వారు బిచాణా ఎత్తేశారు. [illegible] గోలచేసి ఏమి లాభం? కొందరు తెలివైనవారు అంగడిపై పడి, తాళాలు పగుల గొట్టి ఒరిగిన వస్తువు చేతపట్టుక పోయారు. ప్రక్కరోజు పోలీసులువచ్చి వారి ఇళ్ళన్నీ గాలించి, ఆ వస్తువులను తెచ్చి స్టేషనులో పెట్టారు. ఒక వ్యాపారికి కూడా ఈ దగా సంపెనికి డబ్బు కట్టిన వారిలో వున్నారంటే! ఊరకే వచ్చే సొత్తుపట్ల జనానికున్న పిచ్చి అర్థం చేసుకోవచ్చు. అందరికి కలిసి 20లక్షల వరకు సున్నం టోపీ పెడిందని అంచనా.

ఈ దగాలో వ్యాపారులు తప్పేమీ లేదు. వారు అంగడి తెరిచిందే మోసం చేయడానికి. రాష్ట్రంలో ఏ పండపాల్లో అటువంటి వ్యవహారాలు జరిగాయి. మోసం తప్పదని తెలిసి, దురాశతో వారికి డబ్బు కట్టిన జనానిదే తప్పంతా! [illegible] మొత్తుకోళ్ళు దండగ.

జేసీస్ రీజినల్ సభ.

ఇండియన్ జూనియర్ ఛాంబర్ల పెలవేతే జేసిస్ క్లబ్ ప్రాంతీయ సమావేశం 21తేది నెల్లూరులో ఆడంబరంగా జరుగనున్నది.

వివాహం

అధికార వర్గంలోని సౌమ్యులైన నెల్లూరు మండల అభివృద్ధి అధికారి శ్రీ అబ్దుల్ ఖాదర్ కుమారుడు ముజీబ్ ; వావిలేటి పాడు - శ్రీ [illegible] మహబూబ్ బాషా కుమార్తె సమీనా వివాహం 14 తేది వావిలేటి పాడులో జరిగింది.

నీటిమట్టం

కలిగిరి రిజర్వాయరు	14.3
నెల్లూరు చెరువు	12.7

నెల్లూరు బజారు

మొలగొలుకులు	9672	3100/-
	9674	3300/-
బి.పి.టి	20	2600/-
సన్నాలు		2400/-
మొలగొలుకు		
బియ్యం	70కి	440/-
బంగారు సవర	(8గ్రా)	3100/-
వెండి	10గ్రా	75/-

జనవాణి

3 పేజీ తరువాయి

[illegible] బస్సులను నిలుపుతారు. ఏ [illegible] పెరిగాయి. ఏది చేయరు. [illegible] వ్యాపారాలు పెరిగిపోయారు. టోపీల ఆదికి పాటించి [illegible] పేరుతో హాలు నిర్వహించి టికెట్లు బ్లాకులో అమ్ముతుంటారు. పోలీసులు పట్టించుకోరు. అధికారుల దృష్టికి ఈ తప్పులు పోవా?

– [illegible]

గూడూరు

పాఠం

(మొదటి పేజీ కొరవ)

సమాచారమైనదేమో, అవసరమైన చేయూ నిన్నిస్తుంది. ఇటువంటి వ్యక్తుల వల్ల [illegible]

[illegible] సహాయం [illegible] [illegible] ప్రసారం చేయండి.

పంచాంగం

తేది 21 ఆదివారము ఉత్తరాషాఢ [illegible]

జూన్ నెల తిథులు

జ్యేష్ఠబహుళ

తేది20 శని పంచమి రా. 4.52 వరకు

తేది21 ఆది షష్ఠి రా. గం.6.50 వరకు

తేది22 సోమ సప్తమి రా. గం. 8.35

తేది23 మంగళ అష్టమి రా. గం. 9.40

స్వయంపాకుల శ్రీనివాసులు, ఎం.ఏ.

వివేకానంద కాలేజ్ ఆఫ్ లాంగ్వేజెస్

(శ్రీనివాస కోచింగ్ సెంటర్ సోదర సంస్థ)

వి.ఆర్.సి. ఎదురు – నెల్లూరు

ఉదయం ఇంటర్, డిగ్రీ తరగతులకు ఆంగ్లము, సంస్కృతము, తెలుగు, హింది, ఉర్దూ బోధించబడును. శ్రీనివాసా కోచింగ్ సెంటర్ నందు – వి.ఆర్.సి. ఎదుట వివేకానంద బాల విద్యామందిరం నందు – మూలాపేట

తరగతులు ప్రారంభం: 2-7-1992

25 సంవత్సరములు నిండినవారు M.A. వ్రాయుటకు అర్హులు. సంప్రదించండి

... పండిట్ వెంకట్

టెలిఫోన్ నంబరు మార్పు

డి.కె. ఏజన్సీస్

H.P. గ్యాస్ డీలరు

పోలీస్ ఆఫీస్ రోడ్డు దర్గామిట్ట, నెల్లూరు.

1-7-92నుంచి టెలిఫోన్ నంబర్లు మారుతున్నాయి. గ్యాస్ బుకింగ్‌కు క్రింది నెంబర్లకు ఫోన్ చేయండి

ఫోన్స్: 29559, 29339.

PHILIPS

ఫిలిప్స్ రేడియో మరియు టీవీలు

Authorised Sales Service Dealers

సాయినాథన్ & కంపెనీ

Estd: 1939 నెల్లూరు. ఫోన్: 25078, 24212

ENGLISH GRAMMAR & CONVERSATION

INTER, B.A. B.L. M.A. COMPETITIVE EXAMS

Great Opportunity

For House Wives & Businessmen

MUKTANANDA ENGLISH ACADEMY

SAKTI COLLEGE OF ENGINEERING

Opp. Town Hall- Nellore - 524 001.

అన్ని స్కూళ్ళ, కాన్వెంట్ల యూనిఫారం వస్త్రములు మిల్లు ధరలకే లభించును

విమల్ జంక్షన్

PH:25420, RES:25430

కాపువీధి - నెల్లూరు

ఇళయరాజాపై నిర్మాతల ధ్వజం!

స్వశక్తితో అంచెలంచెలుగా ఉన్నత శిఖరాలను అధిరోహించిన సంగీత దర్శకుడు ఇళయరాజా! ఇటీవల ఆయన వలె పేరు ప్రఖ్యాతులు సంపాదించిన సంగీత దర్శకుడెవరూ లేడనడంలో అతిశయోక్తి ఏమీ లేదు. గ్రామ్యమైన బాణీలు అందిస్తూ, సినిమా సంగీతంలో కొత్త పుంతలు తొక్కడం ఇళయరాజాకు భగవంతుడు ఇచ్చిన వరం. ఇళయరాజా సంగీతమిచ్చే ఏ చిత్రానికైనా ఇట్టే బిజినెస్ అయిపోతుందనేది అందరూ ఎరిగిన సత్యం. ఐతే, యశస్సు సంపదతో ఆయన తనను తాను అధికుడిగా

సంగీతం మధురం–నియంతృత్వం దుర్భరం!

ఊహించుకుంటూ చండశాసనుడిలా ప్రవర్తిస్తున్నారని పలువురు నిర్మాతలు ఇంతవరకు బయటకు చెప్పలేక లోలోన సతమతమవుతూ వచ్చారు. ఈ మధ్య ఒకరిద్దరు నిర్మాతలు ఎలాగో ధైర్యం చేసి, బాహాటంగా తమ అభిప్రాయాలు చెప్పారు.

"హీరా" చిత్ర నిర్మాత టి.వి.ఎస్ మణి– మాది డబ్బింగ్ చిత్రం. అన్ని హక్కులూ మేం ఎక్కువ మొత్తాన్ని చెల్లించి కొన్నాం. కాని, తెలుగులో వ్రాయించిన పాటలకు మ్యూజిక్ ట్రాక్స్ ఇవ్వడానికి ఇళయరాజా మమ్మల్ని అదనంగా తనకు పారితోషికం చెల్లించాలన్నారు. ఈ పద్ధతి ఎక్కడా లేదు. ఒరిజినల్ తమిళ చిత్ర నిర్మాతలు కూడా మాకీ విషయం చెప్పలేదు. మేం కోర్టుకు వెళ్ళక తప్పింది కాదు. న్యాయం మాపైపునే ఉంది గనుక చివరికి మేమే గెలిచామనుకోండి. ఈ కారణం వల్ల మా చిత్రం విడుదలలో జాప్యం అయింది. అనవసరంగా మాకు ఎంతో వ్యయం అయింది కూడా." అన్నారు.

"అందరూ ఒక సంగీత దర్శకుని చుట్టూ తిరిగితే, ఆయన చెప్పెక్కక ఏం చేస్తారు? ఒక చిత్రంలోని పాటలు హిట్ అవడానికి నాయికా నాయకులు, షూటింగ్‌కు ఎన్నుకున్న అందమైన ప్రదేశాలు, నృత్య దర్శకుడు, ఛాయాగ్రాహకుడు, డైరెక్టరు ఎందరో కారకులు. ఇవేవీ పట్టించుకోకుండా, ఆ ఘనతంతా నాదే అని పట్టుబట్టే సంగీత దర్శకుని నియమించుకోవడం కన్నా కొత్తవారికి అవకాశం ఇస్తే మంచిది కదా?" అని ఇళయరాజా పేరు చెప్పకుండానే కొందరు తెలుగు, తమిళ నిర్మాతలు ఇటీవల వెలిబుచ్చారు. ఈ నేపథ్యంలో ఇళయరాజా సహాయకులు కొందరికి సంగీత దర్శకత్వం వహించే అవకాశాలను నిర్మాతలు ఇస్తున్నారు! అందరూ వృద్ధిలోకి రావలసిన వారే. నియంతలా వ్యవహరించడం భావ్యం కాదని ఇళయరాజా ఎప్పుడు గుర్తిస్తారో!

అపహాస్య చిత్రాలు

హాస్య చిత్రాలంటే ఎట్లావుంటాయో అలనాటి "పెళ్ళిచేసి చూడు, మిస్సమ్మ, గుండమ్మకథ" వగైరా చిత్రాలు చూడాలి. నవ్వుల సినిమాలకవి నిర్వచనాలు. ఈ నాటి చిత్రాల్లో హాస్యాన్ని తెరకెక్కించడానికి జరుగుతున్న శుష్క ప్రయత్నాలలో విపరీత ధోరణి ప్రేక్షకులకు వెగటు కల్గిస్తున్నాయనడం నిర్వివాదాంశం. మన చిత్రాల పేర్లు చవకబారు తనంగా ఉన్నాయని కొన్ని కేంద్రాలలో నిరసన తెలిపిన సమాజాలవారు కొన్ని చిత్రాలలోని అశ్లీల సంభాషణలకు అసభ్య సన్నివేశాలకు ఎందుకు స్పందించడం లేదో దురూహ్యంగా ఉంది.

ఒక తమిళ చిత్రంలో నగేష్ నత్తివాడిలా నటించాడు. అది చూసిన అప్పటి సెన్సార్ ఆఫీసర్ స్టాలిన్ శ్రీనివాసన్ తన కార్యాలయానికి నగేష్‌ను పిలిపించి, "కొందరికి దురదృష్టవశాత్తు నత్తి ఉంటుంది. వారిని వెండి తెరమీద హేళన చేయడం హాస్యం అవుతుందా? ఇటుపైన ఇలాంటి అవలక్షణాలు గల పాత్రలను ధరించనని నాకు మాట ఇవ్వాలి." అన్నాడట. అలాగే నగేష్ మాట ఇవ్వడమే కాక, ఇంతవరకు ఆ మాటను నిలబెట్టుకున్నారు. మన చిత్రాలలో ఇప్పటికీ చెవిటి పాత్రల చేత

కొరవ 9 పేజీలో



మద్రాసులోని తెలుగు సంఘాల సమాఖ్య నిర్వహించిన ఉగాది సంబరంలో ముఖ్యమంత్రుల ద్వయం జనార్దన రెడ్డి, జయలలిత; ప్రక్కన డాక్టర్ వి.ఎం.కె రెడ్డి

'మీరు ఇక్కడి వారే–మేమే అక్కడికి వెళ్లాం!'

మద్రాసు తెలుగు సభలో జనార్దనరెడ్డి!

మద్రాసులోని పలు తెలుగు సంఘాల వారందరూ కలిసి ప్రతి ఉగాది పండుగనూ సంబరంగా జరుపుకోవడం ఆనవాయితీ. తెలుగు సంవత్సరారంభం కాని, మరొక పండుగ కాని ప్రవాసాంధ్రులలో ప్రేరేపించే ఉత్సాహం, సంఘీభావం అసలు ఆంధ్రులలో వుండదు. అందులోనూ మద్రాసు తెలుగు సంఘాల ఉత్సాహం చెప్పనలవి కాదు. నిర్మా ఓబులరెడ్డి, రమణయ్యరాజా వంటి కళాప్రియుల పోషణ, పాత్ర వుండడం వల్ల అవి ఎప్పుడూ కళకళలాడుతుంటాయి.

మద్రాసు తెలుగు సంఘాలన్నీ కలసి మొన్న జూన్ 3 తేది ఆలస్యంగా, అంగిరస ఉగాది సంబరం జరుపుకున్నాయి. ఇద్దరు ముఖ్యమంత్రులు – శ్రీ ఎన్. జనార్దనరెడ్డి, కుమారి జయలలిత ఇందులో పాల్గొన్నారు. తెలుగు వారి సభలో ఇద్దరు తెలుగు ముఖ్యమంత్రులు పాల్గొనడం విశేషమే కదా!

కొరవ 9 పేజీలో

సింగీతం హిందీలో సక్సెస్

మన సింగీతం శ్రీనివాసరావు ప్రతిభను తమిళ, కన్నడ ఉత్తరాది నిర్మాతలు ఏనాడో గుర్తించారు. ఆయన దర్శకత్వంలో కమలహాసన్ నటించిన "పుష్పక విమానం, అపూర్వసహోదరులు" బొంబాయి ప్రాంతాల్లో సూపర్ హిట్స్. ఇప్పుడు ఈయన దర్శకత్వంలో నటుడు రాజేంద్ర కుమార్ నిర్మిస్తున్న "ఫూల్" హిందీ చిత్రంలో కుమార్ గౌరవ్, మాధురీ దీక్షిత్, కీర్తిసింగ్, మాయా అల్గా, దీనాపఠక్, కులభోట్, ఆకాశ్‌ఖురానా, రజనీబాల, మోహన్ గోఖలేతో పాటు షుమారు రెండు దశాబ్దాల అనంతరం అలనాటి హీరోలు సునీల్ దత్, రాజేంద్రకుమార్‌లు కలసి నటిస్తున్నారు. సంగీతం: ఆనంద్ మిలింద్; కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం:సింగీతం శ్రీనివాసరావు.



పెద్దరికంలో జగపతిబాబు, కౌసల్య

పర్వతాలు – పానకాలు

హాస్యం పేలుతుందనుకుంటే అపహాస్యం ఎదురైంది!

వజ్రాల దొంగతనానికి సంబంధించిన కథతో ఈ చిత్రం నిర్మించారు. దొంగలు వజ్రాలు దొంగలించు కొని పారిపోతూ వుండగా అవి నరసింహం (వేలు) అనే పోలీస్ చేతికి చిక్కుతాయి. వజ్రాలను చూడగానే వాటిని తాను దక్కించుకోవాలన్న దురాశతో వాటిని ఒక ట్రక్కులో వున్న సోఫా దిండ్లలో దాచేస్తారు ఆ పోలీస్. ఇది తెలుసుకున్న డి.ఎస్.పి (వర్రా), అతనితో చెయ్యి కలిపిన దయానందం అనే ధనవంతుడు (గొల్లపూడి) ఆ వజ్రాలను అపహరించాలని పన్నాగం పన్నుతారు. కాని ఆ సోఫా ఆచూకీ మాత్రం తెలుసుకోలేక పోతారు.

పర్వతాలు (దాసరి నారాయణరావు) పానకాలు(యస్.పి. బాలసుబ్రహ్మణ్యం) అనే ఇద్దరికి అర్జంటుగా డబ్బు అవసరమవుతుంది. వారు పెంచుకుంటున్న పాపకు(బేబి షామిలి) బ్లడ్ క్యాన్సరు జబ్బుని తెలటంతో ఆ జబ్బు తాలూకు చికిత్సకు అవసరమైన డబ్బు దయానందం దగ్గర పుచ్చుకుంటారు. దానికి ప్రతి ఫలంగా వజ్రాలున్న ఆ సోఫా అడ్రసు చెప్తామంటారు ; ప్రయత్నించి అడ్రస్ చెప్తారు. ఆ తర్వాత ఇక కథేముంది.

చిత్రసమీక్ష
గ్రిద్దలూరు గోపాలరావు

రమణి- మధు వ్రాసిన ఈ కథలాంటి కథతో పాతిక సంవత్సరాల క్రితం సింగీతం శ్రీనివాసరావు దర్శకత్వంలో ఒక తెలుగు చిత్రం తయారైంది. సింగీతం చిత్రం వజ్రాలు సోఫాలో కాకుండా కుషన్లు

కొరవ 9 పేజీలో

Regd No:104
ESTD : 1970
PEMS CHILDREN GEMS
Decipline in Education
PRABHAT
ENGLISH MEDIUM SCHOOL
Chakali Veedi , South Mahalakshmamma tree, Nellore-1
Maintained by Krishna Education Soxiety
LKG TO VII th Class
PLEASE GET THIS COUPON
AVAIL Rs. 50/- Off while Admission
Branch: Devi Kanyakumari English Medium School
Varigonda, Nellore Dist.

బుల్లయ్య

(4 పేజి కొరవ)

ఉద్యోగాలు ... ! ఇక పెద్ద ... లేకుండా అందరూ అక్షరకు రాకపోకలు సాగించేవారు; నీలం సంజీవరెడ్డిగారు అప్పుడు ముఖ్యమంత్రి; టి.కె. ఎస్.బి.వి. పట్టాభి రామారావు విద్యాశాఖ మంత్రి; శాసన సభ జరుగుతున్నది; విద్యా సంబంధమైన బిల్లు ఒకటి ఆ రోజు ఓటింగుకు వచ్చింది; బుల్లయ్య గారి ప్రమేయం విషయంలో పట్టాభి రామారావు గారంటే తీవ్రమైన విముఖ భావం వుండినది; ఆ కారణంగా ఎ.సి. ఆనాటి బిల్లుకు పార్టీవిప్‌ను ధిక్కరించి వ్యతిరేకంగా ఓటు చేసి శాసనసభకు వచ్చి కూర్చున్నారు. ఆనాటి సాయంకాలం ముఖ్యమంత్రి ప్రత్యేక మెసెంజర్ చేత ఒక కవరు పంపారు; బహుశా వ్యతిరేకంగా ఓటు చేసినందుకు సంజాయిషీ నోటీసు అయి వుంటుంది అది. తర్వాత ఏమి జరిగిందో ఏమో! పార్టీ ఆదేశం కంటే, నీలం సంజీవ రెడ్డి అభిమానం కంటే, ఎ.సి.కి బుల్లయ్య గారి పట్ల వున్న అనురాగం ఎంత ప్రధానమైనదో పాఠకుల మనసుకు రావడానికే ఈ విషయం ప్రస్తావిస్తున్నాను!

ఎ.సి. తర్వాత నేటి ముఖ్యమంత్రి, నాటి వాకాడు విద్యా సంస్థల నిర్వాహకుడైన శ్రీ నేదురుమల్లి జనార్ధన రెడ్డి బుల్లయ్యకు ప్రాణమిత్రుడు. కేవలం మిత్రత్వమే కాదు. వారి కుటుంబంలో ఒకరుగా కలసి పోయి వుంటే వారు. వాకాడు విద్యాసంస్థల అభివృద్ధికి అప్పుడు జనార్ధన రెడ్డికి బుల్లయ్య గారి సహాయ సహకారాలు ఎంతగానో లభించేవి. వారి మధ్య గల సంబంధం విద్యాసంస్థల నిర్వాహకుడు – విద్యాశాఖాధిపతి మధ్య వుండవలసిన విధంగా వుండేది కాదు – 'ఒక కంచంలో తిని ఒక మంచం మీద పడుకున్నంత' సమీపంగా వుండేది. బుల్లయ్యగారు డైరెక్టరు పదవిలో వుండగా ఆంధ్ర విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ అయినప్పుడు నెల్లూరులో వుండిన జనార్ధన రెడ్డి అన్నారు -" బుల్లయ్య గారిని వైస్ ఛాన్సలర్‌గా నియమించారా" అని. ఆ ఒక్క మాటలో ఒక వైపు ఆనందం, మరో వైపు కొరత, ఇంకో వైపు దూరమవుతున్నాడనే బాధ – అన్ని బావాలూ నిబిడీకృతమై వున్నాయా అనిపించింది. ఆ సందర్భంలో బుల్లయ్య గారికి హైదరాబాదు పబ్లిక్ గార్డెన్‌లో జనార్ధనరెడ్డి ఏర్పాటు చేసిన వీడ్కోలు సన్మానం, నభూతో నభవిష్యతి అన్నంత భారీ ఎత్తున. అసంఖ్యాకులైన అతి ముఖ్యులు అంత విపరీత సంఖ్యలో హాజరైన వీడ్కోలు – అధికార్లలో బుల్లయ్య ఒక్కడికే జరిగిందే మోననిపిస్తుంది; అంత విస్తృతంగా ఏర్పాటు చేయగలిగిన సమర్థత జనార్ధన రెడ్డి గారిదేమోనని పిస్తుంది. వైస్ ఛాన్సలర్ గా విశాఖలో వున్నప్పుడు కూడా బుల్లయ్య – జనార్ధన రెడ్డి గార్ల స్నేహానుబంధం అట్లనే కొనసాగింది.

1978 లో జనార్ధన రెడ్డి రెవిన్యూ మంత్రి అయ్యారు; బుల్లయ్య గారి సతీమణి శ్రీమతి సంయుక్త గారు ఎం.ఎల్.సి గా నామినేట్ అయ్యారు; ఆ తర్వాత కొంత కాలానికి బుల్లయ్య జనార్ధన రెడ్డికి దూరమయ్యారు; స్నేహం కాస్త, శత్రుత్వంగా మారిందన్నంతగా దూరమయ్యారు. బుల్లయ్య రాజ్య సభ అభ్యర్థిత్వం విషయంలో జనార్ధన రెడ్డి మీద ఏర్పడిన ఆరోపణ, వారి స్నేహానికి విఘాతం కల్గించినట్లుంది.

కీ.శే. బొద్దసుబ్బారెడ్డి గారు. ఆయన కుటుంబం బుల్లయ్య దంపతులకు అతి సన్నిహితంగా వుండేది. సుబ్బారెడ్డి గారి మరణానంతరం కూడా వారివురిలో ఎవరు ఎప్పుడు నెల్లూరుకు వచ్చినా సుబ్బారెడ్డి గారి సతీమణి కౌసల్యమ్మగారి అతిథులు గానే వుండేవారు. దత్త సుబ్బారెడ్డి అంటే విద్యాదాత, వైద్యదాత. మహమ్మదాపురం హైస్కూలు, హాస్టలు భవనాలు, నెల్లూరులోని వి.ఆర్.డబ్లుకాలేజి సుబ్బారెడ్డి గారి దాతృత్వానికి కాదు, సౌందర్యాభిలాషకూ చిహ్నాలు. బహుశా ఆయన దాతృత్వానికి విద్యాశాఖాధికారిగా బుల్లయ్యగారి సహకారం లభించి వుంటుంది. అది వారి మధ్య చిరకాల స్నేహానుబంధమై కొనసాగింది.

కనపడని బడా కంట్రాక్టరు శ్రీ కె.సి. రెడ్డి బుల్లయ్యకు ఆప్తమిత్రులు. జనార్ధన రెడ్డి కీ ముఖ్యులే. కాని ఒక సమయంలో బుల్లయ్య కోసం జనార్ధన రెడ్డిని వదలుకున్న గాఢమైన మైత్రి బుల్లయ్య – కె.సి.ది!

ఆ విధంగా బుల్లయ్య మిత్రుల పాలిటి పెన్నిధి. తన వాడనుకున్నప్పుడు సహాయ పడడంలో హద్దులు పాటించని వ్యక్తి. అసంఖ్యాక అభిమాన బృందాన్ని పొందగలిగిన అరుదైన వ్యక్తి.

అప్పటి స్నేహానుబంధాలు హృదయపూర్వకాలు, నేటి కృతకాలు. అందువల్లే అవి శాశ్వతాలు, ఇవి అవసరాన్ని బట్టి మారే తాత్కాలికాలు. అవి మానవ విలువలకు ప్రతీకలు; ఇవి అవకాశ వాదానికి తార్కాణాలు. కాలవాహినిలో పాత విలువలు కొట్టుకపోయి, కొత్త విలువలు చోటు చేసుకోవడం సహజమేమో!

– శ్రీ రామమూర్తి

ప్రముఖ డాక్టరు రాక

ప్రముఖ యూరాలజి నిపుణులు

డా. లియోనల్ జ్ఞానదాస్ MB.,MS.,MCh (Uro) MNAMS.

అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆఫ్ యూరాలజీ,
CMC హాస్పిటల్, వెల్లూరు.

ఈ నెల 23తేది (మంగళవారం) నెల్లూరు బి.సి. హాస్పిటల్‌కు వస్తున్నారు. ఈ ఒక్కరోజు మాత్రమే, మూత్రకోశ వ్యాధులు కల్గిన రోగులను పరీక్షించి, చికిత్స చేయుదురు. ముందుగా పేరు నమోదు చేసికొని, అపాయింట్‌మెంట్ తీసుకొన్న రోగులను మాత్రమే పరీక్షించెదరు. సంప్రదించవలసిన చిరునామా-

- డా. దేవరాజు వూల, MS., FACTM
మెడికల్ సూపరింటెండెంటు
బాప్టిస్టు క్రిస్టియన్ హాస్పిటల్
(అమెరికన్ ఆసుపత్రి)
రైల్వే ఫీడర్సు రోడ్డు, నెల్లూరు-2
ఫోను నెం : 27207.

ఫోన్:26061

ప్రియదర్శని పబ్లిక్ స్కూలు

(AFFILIATED TO THE COUNCIL FOR I.S.E. EXAMS NEW DELHI)

NEAR బుజబుజనెల్లూరు, నెల్లూరు-524 004.

1991-92 సంవత్సరానికి మా విద్యాఫలితాలు

Xth Class (I.C.S.E)లో ఉత్తీర్ణత	INTERMEDIATE (I.S.C.)లో ఉత్తీర్ణత
నూరుశాతం	నూరుశాతం

L.K.G. నుండి Xth క్లాసుకు మరియు Juniour Inter కు అడ్మిషన్లు ప్రారంభమైనవి.

- Vth Class నుండి *Computer Course* లో ఉచిత శిక్షణ
- హాస్టలు వసతి మరియు బస్‌సౌకర్యము కలదు.

పి.వి. శ్రీనాథరెడ్డి
చైర్మన్ కరస్పాండెంట్

పి. సుబ్బరామిరెడ్డి
ప్రిన్సిపాల్

పినాకినీ తీరం

2 పేజి కొరవ

వేల మెజారిటీతో విజయం పొందాడు; రెండు పార్టీలకు వచ్చిన ఓట్లను పరిగణనకు తీసుకుంటే ఇప్పుడూ ఆ తేడా 20 వేలే అవుతుంది. ముఖ్యమంత్రి కాబోతాననే స్వీయ ప్రకటనతో దిగిన బలమైన కాంగ్రెస్ అభ్యర్థిని, స్నేహంగా వుండి శత్రువైన తెలుగు దేశంలను రెండింటినీ ఢీ కొనవలసి వచ్చినా నరేంద్ర 8500 ఓట్లతో గెలుపొందాడంటే ఎక్కువే! దానికి కారణం హైదరాబాదుకు పరిమితమైన ప్రత్యేక వాతావరణమేగాని, ఇతరం కాదు. దీన్ని బట్టి కాంగ్రెస్ అభ్యర్థి ఓటమికి రాష్ట్రప్రభుత్వం వ్యతిరేకంగా చేయడమే కారణమనడం ఎంత నిరాధారమైన ఆరోపణో విదితమవుతుంది.

జగన్నాథరావు వెనుకబడిన తరగతులకు చెందిన వాడు కాబట్టి, అగ్రవర్ణాల వారందరూ కలసి కుట్ర పన్ని ఆయన్ను ఓడించారని అసమ్మతి వర్గనాయకులు ఒక దుష్ట ప్రచారం చేస్తున్నారు. ఆ నియోజక వర్గంలో అగ్రవర్ణాల వారే ఎక్కువంటారు. 1985 లో అగ్రవర్ణాలకు చెందిన బలమైన కాంగ్రెస్ అభ్యర్థి కె. ప్రభాకర రెడ్డిని ఓడించింది; 1985 లో వెనుక బడిన వర్గానికి చెందిన హనుమంత రావును విజయుణ్ణి గావించింది ఆ అగ్రవర్ణాల వారు కాదా? ఈ ప్రచారం ఎట్లా కాళ్లు గోళ్లు లేనిదో, దురాగ్రహమైనదో దీనివల్లనే తెలుస్తుంది. తమ కుంటి వాదన వల్ల ప్రచారం వల్ల వివేకవంతుడు, అఖండ ప్రజ్ఞావంతుడు అయిన ప్రధాని పి.వి. నరసింహారావు పొరపాటు పడేవాడనుకుంటే అసమ్మతీయులు ఆత్మవంచన చేసుకున్నవారే అవుతారు!

ముఖ్యమంత్రి జనార్ధన రెడ్డికి వత్తాసుగా వ్రాస్తున్న వ్రాత కాదిది. పదవులు వుంటాయిపోతాయి; ఎందరుముఖ్యమంత్రులు కాలేదు, పోలేదు? ఏకేదినా సుల్తాన్ వలె ప్రధానిఅయినా మనిషింమ కున్నవారెందరు లేరు? జనార్ధన రెడ్డి ముఖ్యమంత్రిత్వం పోయే సమయానికి ఇటువంటి తాటాకు చప్పుళ్లతో పోదు; పోయే సమయానికి ఎంత గట్టిగా పట్టుకున్నా నిలవదు. కాని అసమ్మతి వర్గీయుల ప్రచారాల వల్ల దెబ్బతినేది కాంగ్రెస్; పతనం కాబోయేది కాంగ్రెస్. అది దేశంకు గాని, కాంగ్రెస్ వాదులకు గాని శ్రేయస్కరం కాదని నా అభిప్రాయం.

ఈ సందర్భంలో ఒక విషయం ప్రస్తావించడం అసందర్భం కాదనిపిస్తుంది. అప్పుడు కాంగ్రెస్ నాయకులు తాము ముఖ్యమంత్రి కాబోతున్నట్లు ఒక భ్రమ కల్పిస్తున్నారు. ముఖ్యమంత్రి కావడం అంత సులభమేమీ కాదు. ఆ సంగతి వారికీ తెలుసు, తాము కాబోమనికూడా వారికి తెలుసు. కాని దానివల్ల ఏదో స్వార్థ ప్రయోజనాన్ని, లాభాన్ని ఆశించి ఇటువంటి అభిప్రాయం కల్గించు కుంటున్నారనుకో వలసి వస్తున్నది. రాజ్యసభ సభ్యత్వాన్నే చావు దప్పికన్ను లొట్టబోయినట్లు ఆఖరు నిమిషంలో సంపాయించుకున్న హనుమంత రావు, చెన్నారెడ్డి గారి తర్వాత తాను ముఖ్యమంత్రిత్వ అభ్యర్థిగా ప్రచారంలోకి వచ్చాడు. ఆయనకు ముఖ్యమంత్రిత్వం రాలేదు కాని, కలలో కూడా వూహించని, తన కళ్లు తాను నమ్మలేనంత విశేష లాభాలు వాటంతటవి ఇంటికి నడచి వచ్చాయట. విపరీతమైన శ్రమతో చివరి నిమిషంలో హిమయత్ నగర్ అభ్యర్థిత్వం తెచ్చుకున్న జగన్నాథరావు విమానం దిగీదిగక ముందే, నామినేషన్ వేసివేయక ముందే తాను ముఖ్యమంత్రి అభ్యర్థినని ప్రకటించుకోవడం; పరాజయానంతరం కూడా ఓటమి తన ముఖ్యమంత్రి అభ్యర్థిత్వానికి ఆటంకమేమీ కాదని ప్రకటించుకోవడాన్ని ఏమనుకోవాలి? ఇటువంటి అభిప్రాయాలు కల్గించు కోవడం లాభసాటి వ్యాపారమై పోయిందనుకోవాలి!

హిమయత్ నగర్‌లో ఓటమి మాత్రమేమి – ప్రజలు తన పేరు మరచిపోయిన స్థితిలో, అజ్ఞాతంలో వుండిన జగన్నాథరావు ఒక్కసారి తళుక్కుమన్నారు; పత్రికల్లో పేరుమ్రోగించుకున్నారు! అసమ్మతీయులకు శృంగభంగం కలిగినా జగన్నాథరావును మళ్లీ రంగంలోకి తెచ్చింది ఈ ఉపఎన్నిక!

చంద్రయ్య

2 వ పేజి కొరవ

లేకుంటే జనతాదళ్ లాగానే, లోక్‌దళ్‌లాగానో కాగితం పులి అవుతుంది తెలుగుదేశం.


స్థానమన్నా రాలేదు. ఏమి చూచుకొని, ఏమి బావుకొందామని గండిపేట దేనిడిలో పడివుండాలి? బయటకు వస్తే ఏమి చేయాలి? ఎక్కడకు పోవాలి? ఏమీ అర్థం కావడంలేదు పాపం వారికి.

పంచాయితీలు, మునిసిపల్ ఎన్నికలు దగ్గర పడుతున్న సమయంలో పార్టీలో ఇటువంటి నిరాశాపూరిత వాతావరణం నెలకొనడం నిజంగా దురదృష్టకరం. పరిస్థితి ఇట్లే కొనసాగితే ఆ ఎన్నికలలో ఓట్ల సంగతి దేముడెరుగు, తర్వాత, ముందు నిలబడే అభ్యర్థులను వెతుక్కోవడానికే పుణ్యకాలం సరిపోతుందనిపిస్తుంది. నిజం మాట్లాడాలంటే, పార్టీ ఇప్పుడున్న కష్టకాలంలో ఎన్‌సి వంటి ఘటనా ఘటన సమర్థుడే పార్టీ పెద్దరికానికి అర్హుడు. జిల్లా దేశంలో అంతకు మించి, జిల్లా అంతా తెలిసిన నాయకుడు మరొక డెవరున్నారు చెప్పండి? పదవి పోయి నందువల్ల ఎన్‌సి కి జరిగే నష్టం కంటే, ఎన్‌సి ని పోగొట్టుకోవడం వల్ల పార్టీకి జరిగే నష్టమే ఎక్కువ. ఆ జ్ఞానోదయం ఎన్‌టిఆర్‌లో కల్గితే స్థానిక సంస్థల ఎన్నికల నాటికి కనీసం అభ్యర్థులైనా దొరుకుతారు;

నటరాజ హేర్ కటింగ్ సెలూన్

క్రాఫ్ కటింగ్, బేబి కటింగ్ స్పెషలిస్టులు బృందావనం-నెల్లూరు. హేర్ కటింగ్‌నకు కావలసిన కత్తెరలు, కత్తులు, క్రీమ్, లోషన్, స్నో, పౌడర్ వగైరాలు సరసమైన ధరలకు అమ్మబడును.

N.S. సోము



ప్రథమ వర్థంతి

మా అభివృద్ధికి కారకుడు

శ్రీ టి. కృష్ణారావు (కృష్ణప్ప)

పరమపదించి 19-6-92 తేదికి సంవత్సరం పూర్తయింది.
ప్రథమ వర్థంతి సందర్భంలో వారి పవిత్రాత్మకు శ్రద్ధాంజలి ఘటిస్తున్నాము.

- కుటుంబ సభ్యులు.

సణుగుడు

4 పేజీ కొరవ

కల్పించినట్లుంది. సినిమా పాట పెట్టుకొని ఎన్టీఆర్‌పై నాకున్న కచ్చంతా తీర్చుకున్నానని నిందిస్తున్నారు. ఒక నాటి పాఠకుడైతే నా సమీక్షను సమీక్షిస్తూ రెండు కాగితాల నిండా తిట్లు తిన్నపోశారు.

సమ్రాట్ అశోక్ తీసింది ఒక సాధారణ నిర్మాత అయితే దీనిపై ఇంత చర్చ జరపడం అనవసరం; ఇంత ఘాటు విమర్శ చేయడమూ దండగే. కాని ఆ సినిమా సృష్టికర్త ఒక రాజకీయ నాయకుడు. ఆరు కోట్ల ఆంధ్రులను ఏడేళ్లపాటు ఏకఛత్రాధిపత్యంగా పాలించిన ప్రజా నాయకుడు. అవకాశం అంటూ వస్తే మరోక ఐదేళ్లో, పదేళ్లో సింహాసనాధిష్ఠుడు కావడానికి ఉరఉరలాడుతున్న వాడు. ఈ సినిమా తీయడంలో ఆయన దృష్టి వ్యాపారం పైకంటే, రాజకీయం పైపే ఎక్కువ మొగ్గు చూపిందనడం వాస్తవం. ప్రజాజీవితంలో వుండే వ్యక్తి, ఇంట్లో ఎట్లా వున్నా పబ్లిక్‌లోకి వచ్చినపుడు కొన్ని కనీస నైతిక నియమాలు పాటించాలి; సభ్యతా, సంస్కారాలు, ఆచరించాలి; ప్రజలకు ఆదర్శంగా వుండకపోయినా, ప్రజలను తప్పు దారి పట్టించే విధంగా ప్రవర్తించకూడదు. కాని ఎన్టీరామారావు ఈ సినిమాలో చేసిందేమిటి?

తెలుగు సినిమాలు ప్రజలలో హీన సంస్కృతిని ప్రేరేపిస్తున్నాయని మనమంతా నెత్తినోరు బాదుకొంటున్నాము. పత్రికలలో, ప్రసంగాలలో పదే పదే ప్రస్తావిస్తున్నాము. వ్యాపారం పేరుతో నీచ సన్నివేశాలను సృష్టించి, యువతరం మనసులను కలుషితం చేస్తున్నారని ఆవేదన చెందుతున్నాము. అసభ్య చిత్రీకరణలను, అశ్లీల పోస్టర్లను నిషేధించాలని ఉద్యమాలు నడుపుతున్నాము. పెడదారి పడుతున్న చిత్రాలను దారిలో పెట్టాల్సిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాము. నిన్నటి వరకు ప్రభుత్వాన్ని నడిపిన వ్యక్తి, సందు చిక్కితే రేపటి నుంచి ప్రభుత్వాన్ని నడపాలనుకుంటున్న వ్యక్తి, స్త్రీ అంగాల ప్రదర్శనతో వ్యాపారం చేయజూస్తే సహించాలా? సమర్థించాలా? ఇది సినిమాయే కదా అని సర్దుకుపోవాలా?

ఒక కళాకారుడిగా ఎన్టీఆర్ ఈ వనిచేశాడను కోవడానికి లేదు; అశోకుడి చిత్రంలో అసలు ఆ స్త్రీపాత్రకు అంత ప్రాధాన్యత ఇవ్వడమే అనవసరం. కళింగ, కాసులపైనే మోజుకాబట్టే కథకు అతుకుగా తోచినా దానికి ప్రాధాన్యత ఇచ్చి అంతటి అసభ్య సన్నివేశాలు సృష్టించాడన్నది వాస్తవం. స్టేజి మీద గుడ్డలిప్పి గంతులేసే క్యాబరే డ్యాన్సర్లకు, ఈ సినిమాకు తేడా ఏముంది? ప్రజాప్రతినిధిగా సెన్సార్ నిబంధనల పైనే అసభ్య, అశ్లీలతలపైనే నిర్ణయం తీసుకోవలసిన వ్యక్తి, శాసనాలు చేసే వ్యక్తి తనకు తానుగా అదే నీచవ్యాపారానికి దిగితే నిరసించకుండా ఊరుకోవాలా?

నటుడుగా ఎన్టీఆర్ ఎప్పుడో తెరమరుగై పోయారు; ఇప్పుడాయన కేవలం రాజకీయ నాయకుడు. నటుల కంటే రాజకీయ వాదులకు సామాజిక బాధ్యత అధికం. ఆ బాధ్యతను వారు విస్మరించినపుడు తప్పు పట్టడం ప్రజల ధర్మం. ఇందులో పార్టీల ప్రమేయం ఏదీ లేదు.

ఈ చిత్రంలో ఎన్టీఆర్ చేసిన వికారపు చేష్టల పట్ల నేను వ్రాసింది చాలా తక్కువ; ఆ సినిమా నుంచి బయటకు రాగానే ఎవరికైనా కలిగిమనే వికారాన్నంతటినీ కాగితం పై పెడితే, నా సమీక్ష చాలా సున్నితమైనది గానే కన్పిస్తుంది.

ఇళయరాజా

7 పేజీ కొరవ

హాస్యం సృష్టించడానికి ప్రయత్నాలు జరుగుతూండడం మనం చూస్తున్నాం. కాని, దర్శక నిర్మాతలు అలాంటి హాస్యమే థియేటర్లో బాగా పేలుతోందని సమర్థించుకుంటున్నారు. అంతే కాదు; "ఏ తరహా చిత్రాలను ప్రేక్షకులు ఆదరిస్తున్నారో అలాంటి చిత్రాలనే తీయడం వ్యాపార లక్షణం. అలాంటి చిత్రాలను ప్రజలు ఆదరించనినాడు వేరే మార్గం గురించి ఆలోచిస్తాం," అని కూడా దర్శక నిర్మాతలు అంటున్నారు. అందుచేత, చవకబారు చిత్రాలు తయారవకుండా చూడడంలో ప్రేక్షకుల బాధ్యత కూడా ఉంది.

"అమలార్జున"

ఎట్టకేలకు సస్పెన్స్ విడిపోయింది. జూన్ 11 ఉదయం మద్రాసు అడయారులోని థియో సాఫికల్ సొసైటీ (బ్రహ్మజ్ఞాన సమాజం)లో నాగార్జున, అమల దంపతులయ్యారు. ఈ వివాహానికి ఇరువురి తరపున పెద్దలెవరూ హాజరుకాలేదు. "హఠాత్తుగా నిర్ణయించిన ఈ వివాహానికి పెద్దలను, పాత్రికేయులను ఆహ్వానించలేకపోయాం. మన్నించాలి. అయినా మీ ఆశీస్సులు మా పట్ల సదా ఉంటాయన్న విశ్వాసం మాకుంది." అన్నారు నాగార్జున.

"వివాహమైన తర్వాత కూడా మీరు సినిమాలలో నటిస్తారా" అని అమలను అడిగితే, "వైనాట్?" అని తిరుగు ప్రశ్నవేసి, "దయచేసి ప్రస్తుతానికి మరే ప్రశ్నలూ అడగకండి." అంది. ఈ గువ్వల జంట ఆ సాయంత్రమే హైదరాబాద్‌కు తుర్రుమన్నది. అసలు అమల ఏడాది క్రితమే తన మకాంను హైదరాబాదుకు మార్చింది. ఈమె తల్లి ఐరిష్ దేశస్థురాలు. తండ్రి బెంగాలీ బాబు. "శివ" చిత్రంలో నటిస్తున్నపుడు అమలార్జునుల మనసులు కలిశాయి. నాగార్జున తన మొదటి భార్య లక్ష్మి (నిర్మాత శ్రీ డి. రామానాయుడి పుత్రిక) నుంచి నిరుడు జూన్ 19న విడాకులు పొందారు. వీరికి నాగచైతన్య అనే ఆరేళ్ళ పాప కూడా ఉంది.

"ఆదివారం అమావాస్య"

"శుక్రవారం మహాలక్ష్మి" అనే చిత్రం ఒకటి తయారవు తోంది. మరో వారం పేరుతో సర్వాణవతి పిక్చర్స్‌వారు "ఆదివారం అమావాస్య" పేరున మలయాళ డైరెక్టర్ బేబీ (వయసులో వృద్ధుడు) దర్శకత్వంలో తెలుగులో నిర్మిస్తున్నారు. బేబీ మలయాళీ గనుక ఈయనకు భూతాలపై నమ్మకం ఎక్కువ. "దేవుడు ఉన్నాడని మనం నమ్మితే దయ్యం కూడా ఉందని నమ్మాల్సిందే" అంటాడీయన. ఈ చిత్ర సమర్పకుడు మురళీ కృష్ణ "హర్రర్, భయానక చిత్రమేకాదు; ద్వంద్వార్థాలు, శృంగార దృశ్యాలు పుష్కలంగా ఉంటాయి," అని ఎంతో ధైర్యంగా ప్రకటించారు ప్రారంభోత్సవ సమయంలో (సెన్సార్‌వారు గుర్తుంచు కొందురుగాక) ఈ చిత్రంలో అచ్యుత్, జయరేఖ, జె.వి. సోమయాజులు, బాబూమోహన్, ప్రదీప్‌శక్తి, బాలాజీ, రాజీ, అత్రిలి లక్ష్మి, లక్ష్మీ ప్రియ, చిట్టిబాబు, చరణ్‌కుమార్ నటిస్తున్నారు. మాటలు: ద్వంద్వార్థా చక్రవర్తి అప్పలాచార్య; సంగీతం: రాజ్-కోటి; నిర్మాతలు: మహేశ్వరి, మాధవి ఉపేంద్ర.

కోదండరామిరెడ్డి దర్శకత్వంలో చిరంజీవి

కె.సి. శేఖర్‌బాబు, డి. శివప్రసాద్ రెడ్డి కలిసి కామాక్షిదేవి కమల్ కంబైన్స్ పతాకంలో నిర్మిస్తున్న చిత్రం షూటింగ్ జూన్ 7 న మొదలైంది. చిరంజీవి సరసన మీనా, రోజానాయికలు. అల్లు రామలింగయ్య, పరుచూరి వెంకటేశ్వరరావు, పరుచూరి గోపాలకృష్ణ బాబుమోహన్, బ్రహ్మానందం ఇతర పాత్రధారులు. మాటలు: పరుచూరి సోదరులు; సంగీతం: రాజ్-కోటి; ఛాయ: ఎస్.గోపాలరెడ్డి; దర్శకత్వం: ఎ. కోదండరామిరెడ్డి.

తెలుగుసభ

7 పేజీ కొరవ

"భాష అన్నది భావాల మార్పిడికే. కాని, భేదాల సృష్టికి కాదు; మద్రాసు నుంచి తెలుగు సినిమా రంగాన్ని హైదరాబాదుకు తరలించమని కోరుతున్నారు. కాని భాషాభిమానంతో ఇక్కడున్న వారందరినీ అక్కడికి తీసుకపోయి ఏమి చేయాలి? హైదరాబాదులో వలె మద్రాసులోనూ తెలుగు వాళ్లుండాలి; ప్రపంచమంతా కూడా తెలుగు వాళ్లు వుండాలి; అసలు నన్నడిగితే మద్రాసులో వుండేది ప్రవాసాంధ్రులు కారు; మీరు ఇక్కడే వున్నవారు; మేమే హైదరాబాదుకు వెళ్లాం" అన్నారు ముఖ్యమంత్రి శ్రీ జనార్దన రెడ్డి.

జయలలిత ప్రసంగం హార్దికంగా వుండింది. "రెండు రాష్ట్రాల మధ్య విభేదాలు లేవు. సాంఘిక, ఆర్థిక, సాంస్కృతిక రంగాలలో తెలుగు, తమిళులది విడదీయరాని బంధం. తమిళనాడులో తెలుగువారికి ఏ సమస్య ఎదురైనా పరిష్కరించడానికి నేను సిద్ధమేనని ప్రకటించారామె. సిటీలోని స్కూళ్లలో తెలుగు టీచర్ల పోస్టులను త్వరిత గతిన భర్తీ చేస్తానని హామీ ఇచ్చారు.

ఈ సభ నిర్వాహకుడు, డాక్టర్ సిఎంకె రెడ్డి, జనార్దన రెడ్డి చేతుల మీదుగా తెలుగు సంఘాల వినతి పత్రాన్ని, మెమెంటోను జయలలితకు ఆయన అందజేశారు. తెలుగు సంస్థల సమాఖ్య కార్యదర్శి శ్రీ పి. అనంతయ్య నివేదిక చదివారు. సినీనటులు మురళీమోహన్, జయచిత్ర కార్యక్రమం నిర్వహించారు. నగరంలోని తెలుగు ప్రముఖులను అపోలో అధినేత డాక్టర్ సిఆర్‌రెడ్డి సత్కరించారు. శ్రీ ఎల్.వి రామయ్య వందనాలు చెప్పారు.

పర్వతాలు

(9 పేజీ కొరవ)

వుండే కుర్చీల్లో దాచి పెట్టారు. ఆ కుర్చీలు ఒక ట్రక్కు మీద ఒక ధనవంతుడి ఇంటికి చేరటం, వాటిని అపహరించేందుకు కొందరు తయారు కావటం యిలా సాగిపోతుంది కథ. తెలుగు సినిమా చరిత్ర పుటలు తిరగేస్తే ఇలాంటి కథతో తయారైన చిత్రాలు మరి రెండు, మూడు కూడా కనిపించవచ్చు. అందువల్ల "పర్వతాలు పానకాలు" కు సంబంధించిన కథ కొత్తదేమీకాదు. అంత పటుత్వమైంది కాదు.

కథ ఎలా వున్నా, కథా గమనం ఎలా వున్నా పర్వాలేదు, ఆకారంలో పర్వతాల్లావున్న దాసరినారాయణరావు, యస్.పి.బాలసుబ్రహ్మణ్యం లను జంటగా "పర్వతాలు, పానకాలు" పాత్రల్లో నటింపజేసి లక్కీ ఛాన్సు కొట్టాలనుకున్నారు నిర్మాత విజయకుమార్, దర్శకుడు ముత్యాల సుబ్బయ్య. కాని చిత్రం లెక్కలోకి రాకుండా పోయింది. దాసరి, బాలు అపూర్వ సమ్మేళనం ప్రేక్షకులను అమోఘంగా ఆకర్షిస్తుందని భావించారు. వారి ఆశ అడియాశ అయింది.

"పర్వతాలు, పానకాలు" - అనే ఈ పేర్లు, పర్వతాల్లాంటి దాసరి, బాలు ఆకారాలు హాస్యానికి శ్రీకారం చుట్టాయనుకున్నారు. కాని హాస్యమూలేదు, గిస్యమూ లేదు. ఇక వారి మాటల్లోనన్నా హాస్యం ఒద్దుతుందనుకుంటే అదీ సున్నా. మధు వ్రాసిన మాటల్లో హాస్యమే కాదు ఇతరత్రా ఏ పసా గూడా లేదు. హాస్య బ్రహ్మలుగా పేరు పొందిన బ్రహ్మానందం, వేలు, రావి కొండల రావు, పాకీజాలు గూడా హాస్యం అందించ లేక పోయారు. ఈలోపానికి దర్శకుడు, రచయితా బాధ్యులు. కథా గమనంలోను, సన్నివేశాల కూర్పులోను కూడా ముత్యాల సుబ్బయ్య దర్శకత్వంలోని ఊపు కనిపించదు. మంచి దర్శకుడుగా పేరు బడ్డ ముత్యాల సుబ్బయ్య ఇటీవల దర్శకత్వం మీద పట్టు తప్పి అధ్వాన్నపు స్థితికి దిగజారాడని అనడానికి నోరు ఆడటం లేదు కాని, ఈ సినిమా చూస్తే అదే అన్పిస్తుంది.

దాసరి, బాలు, బేబీ షామిలి, వేలు శక్తి పెంచిన టేకుండా నటించినా, మాదవ పెద్ది సురేష్ సంగీతం, రామారావు ఫోటో గ్రఫీ కొంత వరకు బాగున్నా మొత్తం మీద చిత్రం చౌకబారుగా వుంది.

సింహపురి

(4 పేజీ కొరవ)

విలన్‌గా; శ్రీ బి. వీరరాఘవులు ఉత్తమ దర్శకుడుగా ఎంపికైనారు. శ్రీ పి.హెచ్. సుందరరామిరెడ్డి ప్రత్యేక బహుమతులు పొందారు. ఇదే బృందం గత సంవత్సరం పోటీలలో కూడా ప్రథమ బహుమతి పొందిందట.

ఇవికాక, నెల్లూరు ఉద్యోగి శ్రీ ఎం. పెంచలయ్య- లలిత, జానపద సంగీత పోటీలలో బహుమతులు పొందారు. ఏక పాత్రాభినయంలో గూడూరు, శ్రీకె.రామారావు ఫస్ట్ ప్రైజ్ గెల్చుకున్నారు.

ఇల్లు అమ్మబడును

నెల్లూరు మండపాల వీధి డోర్ నెం.13/150 గల 7 అంకణముల స్థలంలో కట్టబడిన క్రింద పైనా గల యిల్లు అమ్మబడును. వివరములకు అదే యింట్లో బి. సులోచనను సంప్రదించండి.

అఫిషియల్ రిశీవర్ వారి కార్యాలయము, నెల్లూరు

ఐ.పి.నెం. 19/86 Of సబ్‌కోర్టు, కోవూరు.
కూరపాటి వెంకట కృష్ణయ్య తండ్రి వెంకట రత్నం
వాసిలి గ్రామము
ఆత్మకూరు తాలూకా ఇన్సాల్వెంటు పై నెంబరు ఐ.పి.లోని ఇన్సాల్వెంటు తాలూకు ఆస్తులను 1402వ ఫసలీకి అనగా 1-7-92 నుండి 30-6-93 వరకు కౌలుకు తే 30-6-92దిన పగలు గం 2లకు నెల్లూరులోని పై కార్యాలయములో నావల్ల బహిరంగముగా యాలము వేయబడును. పాట దారులు షరత్తులు ఇస్తివారు వగైరాలు ఈ కార్యాలయము పనిచేయు వేళలో తెలుసుకొనవచ్చును.

యం.కె. శింగరాజు
అఫిషియల్ రిశీవరు నెల్లూరు.

ESTD:1991 Phone : 26061

ప్రియదర్శని డిగ్రీ కాలేజి

బుజబుజనెల్లూరు దగర, నెల్లూరు-524 004.

(Affiliated to S.V. University)

1992-93 విద్యా సంవత్సరానికి ఈ క్రింది కోర్సులలో అడ్మిషన్లు జరుగుచున్నవి.

I. B.Sc., (Computer Science)
(A) Maths, Physics, Computer Science
(B) Maths, Statistics, Computer Science.

II.B.Sc., (Electronics)
(A) Maths, Physics, Electronics
(B) Maths, Statistics, Electronics.

విద్యార్హత : ఇంటర్ M.P.C./M.E.S.

దరఖాస్తుఫారాలు తేది: 5-6-1992 నుండి కళాశాల కార్యాలయము నుండి రూ.25/- చెల్లించి పొందవచ్చును.

పూర్తిగా నింపిన దరఖాస్తులను, ప్రాస్పెక్టస్‌లో చూపిన ప్రకారము enclosers అన్నిటితో సహా 30-6-92 వ తేదిలోగా కళాశాలలో దాఖలు చేసి రిజిస్టరు చేయించుకొనవలయును.

పి.వి. శ్రీనాథరెడ్డి
సెక్రటరీ& కరస్పాండెంట్

పి. సుబ్బరామిరెడ్డి
ప్రిన్సిపాల్



CROWN-TV
With Technical assistance from **NEC** Japan
అథరైజ్డ్ డీలర్: నెల్లూరు, ప్రకాశం జిల్లాలకు
స్టీరియో సౌండ్స్ ట్రంక్ రోడ్, నెల్లూరు

సంస్మరణ







దైవసమానులు

గడ్డం పెంచల రెడ్డి గారి

అధ్యక్షంవారి వీధి- నెల్లూరు

ప్రథమ వర్ధంతి 19-6-92 తేది

వారి ఆత్మకు చిరశాంతిని కలుగ జేయమని
భగవంతుని ప్రార్థిస్తూ, సంస్మరించుకొంటున్నాము.

చీకటి లక్ష్మీనారాయణరెడ్డి
డార్జిలింగ్ టీ కార్పొరేషన్

బడి ప్రవీణ్ కుమార్ రెడ్డి
దీపికా ఫైనాన్షియర్స్

చెన్నకేశవుల రమేష్
శ్రీభారతి బుక్ సెంటర్ & ఆటో జెరాక్స్

Edited, Printed and Published by N. Dolendra Prasad at Zamin Ryot Press, Nellore OFFSET printing at Nayagara Books Pvt. Ltd. Nellore